నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
శనివారం | మార్చి 09. 2024 | www.navatelangana.com

31వరకు క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు



నవతెలంగాణ-కాశిబుగ్గ

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ ఆరెపల్లి సమీపంలోని ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో శుక్రవారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్స్ డైరెక్టర్ డాక్టర్ ఎర్రబెల్లి సువర్ణ, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ తిప్పని సుమిత్రలు మాట్లాడారు. మహిళల ఆలోచనలకు, నిర్ణయాలకు గౌరవం ఇచ్చినప్పుడు మాత్రమే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి మహిళ అన్ని విషయాలతో పాటు తమ ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్, చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ తిప్పని అవినాష్ మాట్లాడుతూ మహిళల్లో అండాశయ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ సర్వసాధారణమని, సాధారణంగా ఈ క్యాన్సర్ లక్షణాలు బయటపడే సమయంలో చాలా ఆలస్యం అవుతుందని, అందువల్ల వైద్య సహాయం చికిత్స అనుకున్నంత మేరకు ఫలితాలు ఇవ్వకపోవచ్చునన్నారు. అందుకే మహిళలకు అవగాహన కల్పించడానికి ఈ ఉచిత క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 31వరకు ఈ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సర్వానుభవ, డాక్టర్ పావని, స్వాతి, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.



ఎస్సారెస్పీ కెనాల్‌లో పూడిక తీత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చౌటపల్లి నుంచి సోమారం, గుంటూరుపల్లి, గోరుగుటతండా, జగ్గుతండా, చెరువుముందు తండా వెళ్లే ఎస్సారెస్పీ కాలువలో శుక్రవారం పూడికతీత పనులు చేపట్టారు. ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు చొరవతో పూడిక తీత పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల రైతులు ఎమ్మెల్యే నాగరాజును ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యను వివరించగా వెంటనే స్పందించి సొంత ఖర్చుతో జేసీబీ సాయంతో పనులు మొదలు పెట్టారని తెలిపారు. కార్యక్రమంలో సోమారం ఎంపీటీసీ సరోజిన, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు పంతులునాయక్, భాగ్యనాయక్, గడ్డం జనార్ధన్, సోమ్లానాయక్, సుధాకర్, కుమార్ ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



'మహిళా ఆరోగ్య కార్యక్రమం' వార్షికోత్సవం

నవతెలంగాణ-ఖానాపురం

మహిళా ఆరోగ్య కార్యక్రమం ప్రారంభమై ఏడాది పూర్తి కావడంతో శుక్రవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా దినోత్సవ సందర్భంగా వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల వైద్యాధికారి జ్యోతి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా జీవించాలనే ఉద్దేశంతో మహిళ ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు.కార్యక్రమంలో మహిళలు ఎదుర్కొనే ఎనిమిది రకాల ఆరోగ్య సమస్యలుపై వైద్యం అందిస్తున్నామని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం మహిళలకు అవసరమైన పరీక్షలు చేసి అందుకు అనుగుణంగా మందులు ఇస్తున్నామని చెప్పారు. మహిళా ఆరోగ్య కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ రుచిత, వైద్య సిబ్బంది కనక లక్ష్మి, సునీత, జ్యోతి, రజిత,ఎంపీటీసీలు, కవిత, భారతి, అంగన్వాడీ టీచర్లు, సీఏలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి 'అరూరి' పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని మోత్యాతండాలో ఇటీవల దుర్గమ్మ పండుగ సందర్భంగా విద్యుత్‌షాక్‌కు గురై ముగ్గురు మృతి చెందిన విషయం తెలిసిందే. శుక్రవారం వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మృతుడు భూక్యా రవి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు, ఎంపీపీ లూనావత్ కమల పంతులు, జిల్లా కోఆప్షెడ్ సభ్యులు మహమ్మద్ సర్వర్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఏకాంతం, మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్,నాయకులు బోట్ల మధు, వెంకన్న, లక్ష్మీ నారాయణ, విజయ్, రూప్లానాయక్, రవినాయక్, దీప్లానాయక్, నరేష్‌నాయక్, గిరిజనతండా పెద్దలు మహిళలు పాల్గొన్నారు.



కార్పొరేటర్ సులోచనకు ఎమ్మెల్యే సత్కారం

నవతెలంగాణ కాశిబుగ్గ

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం కాశిబుగ్గ ఏనుమాముల, పైడిపల్లి తదితర ప్రాంతాలలో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచనసారయ్య దంపతులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజును ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు కార్పొరేటర్ తూర్పాటి సులోచనను శాలువాతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఏనుమాముల సీఐగా పులి రమేష్

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఏనుమాముల నూతన సీఐగా పులి రమేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ సీఐగా విధులు నిర్వహిస్తున్న పుల్యాల కిషన్ సీఎస్‌బీకి బదిలీ కాగా, వరంగల్ టాస్క్ ఫోర్స్‌లో విధులు నిర్వహిస్తున్న పులి రమేష్‌ను ఏనుమాముల సీఐగా బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు.

వైన్స్‌షాపు యజమానుల తీరుతో..

జీపీ ఆదాయానికి గండి..!

-నెలలు గడుస్తున్నా పర్మిషన్ తీసుకోని వైనం..



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలో ఏర్పాటు చేసిన వైన్ షాపుల నిర్వాహకుల తీరుతో గ్రామపంచాయతీ ఆదాయానికి గండి పడుతుంది. ప్రభుత్వం ఖానాపురం మండలానికి మూడు వైన్ షాపులను మంజూరు చేసింది. ఇందులో మండల కేంద్రంలో రెండు, అశోక్ నగర్ గ్రామంలో ఒక వైన్‌షాప్ ఏర్పాటు చేశారు. అయితే ఈ షాపులకు గ్రామ పంచాయతీ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంది. కానీ టెండర్ దక్కించుకున్న వైన్‌షాప్ నిర్వాహకులు నెలలు గడుస్తున్న గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండానే ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి లిక్కర్ సిండికేట్ వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. దీంతో గ్రామ పంచాయతీ ఆదాయానికి భారీ గండి పడుతోంది. వార్షిక సంవత్సరం చివరి దశకు వచ్చినప్పటికీ గ్రామపంచాయతీ నుండి అనుమతి తీసుకోకపోవడం వెనుక మతలబు ఏమిటి అని ప్రజలు చర్చించుకుంటున్నారు. పంచాయతీరాజ్ చట్టం 2018 ఫండమెంటల్ యాక్ట్ ప్రకారం గ్రామపంచాయతీ పరిధిలో నెలకొల్పిన ఎలాంటి వర్తి వ్యాపారులైనా గ్రామపంచాయతీ నుండి తప్పకుండా అనుమతి పొందాల్సి ఉంటుంది. వ్యాపారంలో వచ్చిన వార్షిక నికర ఆదాయంలో 15శాతం గ్రామ పంచాయతీకి పన్నుగా చెల్లించాలి. కానీ వైన్ షాప్ నిర్వాహకులు 'నిబంధ నలకు పాతర ..మద్యం జాతర' అన్నట్లుగా వ్యవహరిస్తుండటం గమనార్హం. వైన్ షాపుల అనుమతి విషయమై యజమానులను గ్రామ పంచాయతీ సిబ్బంది ఎన్నిసార్లు అడిగినప్పటికీ లైసెన్స్ రుసుము చెల్లించ కుండా దాటవేత దోరణి అవలంభిస్తున్నారు. దీంతో జీపీ ఆదాయానికి భారీ గండిపడినట్లు అవుతోందని వైన్స్ షాపుల యజమానుల తీరుపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వైన్స్‌షాపు నిర్వాహకులకు మద్యం ప్రియుల జేబులు ఖాళీ చేస్తూ తమ జేబులు నింపుకోవడం తప్ప ప్రభుత్వానికి మాత్రం పన్ను చెల్లించడంలో సోయి లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

మూడు నెలలవుతన్నా లైసెన్స్ రుసుము చెల్లించ లేదు

వైన్స్ షాపులు ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు వైన్స్ షాపుల యజమానులు లైసెన్స్ రుసుము చెల్లించి అనుమతి తీసుకోలేదు. ఈ విషయమై పలుమార్లు నిర్వాహకులకు తెలియజేసి నప్పటికీ వారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఇప్పటికైనా నిర్వా హకుల తీరు మార్చుకుని గ్రామ పంచాయతీకి లైసెన్స్ రుసుము చెల్లించి అనుమతి తీసుకోవాలి. లేకుంటే లైసెన్స్ అనుమతి తీసుకోని షాపు నిర్వాహకులపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

సట్ల సుప్రజ (పంచాయతీ కార్యదర్శి)

ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు



రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-వరంగల్

ఎంజీఎం ఆసుపత్రి అభివద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఎంజీఎం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి నూతనంగా నియామకమైన నర్సులకు క్యాపింగ్, బ్యాడ్జీలను ధరించారు. అనంతరం కొండా సురేఖ మాట్లాడుతూ మాతామూర్తుల తర్వాత అంతటి గొప్ప స్థానం వైద్య సిబ్బందికి దక్కుతుందని, పేషెంట్ల బాగోగులు చూసేది నర్సులేనని, అందుకే ఇటీవల ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటగా ఉద్యోగ నియామక పత్రాలు స్టాఫ్‌నర్స్‌లకు అందజేసినట్టు తెలిపారు. ఎంజీఎం ఆసుపత్రిలో నాల్గో తరగతి ఉద్యోగులు రోగులకు అందించే సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రభుత్వం వారి సేవలను తప్పక గుర్తిస్తుందన్నారు. 6గ్యారెంటీలను అమలు చేసే దిశలో ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని, గత ప్రభుత్వ తీరు వల్ల చాలా మంది ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి వచ్చిందని, ఈ విషయాన్ని వైద్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాణాలను లెక్క చేయక వైద్యరంగంలో రోగులకు సేవలందిస్తూ వృత్తికి గౌరవాన్ని తెస్తున్న నర్సుల సేవలు ప్రశంసనీయమని అన్నారు. అనంతరం మంత్రి నర్సుల్సతో కలిసి కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం పర్యవేక్షకులు డాక్టర్ చంద్రశేఖర్, వైద్య ఆరోగ్య శాఖ మాజీ సంచాలకులు డాక్టర్ సాంబశివరావు, ఆర్ఎంఓలు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మురళి, ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు కార్తిక్, జనరల్ సెక్రెటరీ, ఉపాధ్యక్షురాలు సల్మా పాల్గొన్నారు.

జాతరకు వచ్చే వారికి అన్ని వసతులు కల్పించాలి

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని కొమ్మాల నర్సింహస్వామి జాతరకు వచ్చే సందర్శకులకు అన్ని విధాలా మౌలిక వసతులు కల్పించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిస్కరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 17 నుండి 31వరకు లక్ష్మీనరసింహస్వామీ బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు. 17న అధ్యయనోత్సవం, 21న స్వామి వారి కళ్యాణం, 25న జాతర బండ్లు తిరగడం, 29 స్వామి రథోత్సవం జరుగుతుందని తెలిపారు. జాతరలో వివిధ వేలం పాటల గురించి, సందర్శకుల సౌకర్యార్థం ఏర్పాటు చేయాల్సిన మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ సదుపాయంపై సంబంధిత అధికారులు దష్టిసారించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమగాని సౌజన్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు చాడ కొమురారెడ్డి, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఆకుల రుద్రప్రసాద్, కాంగ్రెస్ మండలం నాయకులు రమేష్, ఎంబాడి రాము, మర్రి క్రాంతి, ఉగ్గే సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం కాశిబుగ్గ కోటిలింగాల గుడి, ఖిలా వరంగల్, దేశాయిపేట, తదితర ప్రాంతాలలోని శివాలయాలు సందర్శకులతో కిటకిటలాడాయి. ఉదయం నుండే పెద్ద సంఖ్యలో సందర్శకులు ఆలయాలకు చేరుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని అటవీ, పర్యావరణ, దేవాదా య ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని దేశాయిపేట్, కాశిబుగ్గ, ఖిలా వరంగల్‌లలోని శివాలయాలు, శివనగర్‌లోని రామాలయాన్ని మంత్రి సురేఖ సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు వేదమంత్రాలతో మంత్రికి స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయాలకు వచ్చిన సందర్శకులకు మంత్రి సురేఖ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పలువురి కోరిక మేరకు వారితో ఫోటోలు, సెల్ఫీలు దిగారు.



నెక్కొండ : నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో కనుల పండుగగా సాగింది. ఆలయంలో కొలువు దీరిన శ్రీరామలింగేశ్వర స్వామివారికి ఉదయం నుంచి పంచామత అభిషేకాలు, బిల్వశివ అర్చనలు సాగాయి. మధ్యాహ్నం పంచామృతాలతో ఉత్సవ మూర్తులకు అభిషేకం నిర్వహించి, శివ కళ్యాణానికి అమ్మవారి స్వామివారిని ముస్తాబు చేశారు. సాయంత్రం ప్రదోషకాల పూజలు సాగాయి.

వెండి నాగభరణం బహుకరణ

శ్రీ రామలింగేశ్వర స్వామికి నెక్కొండ పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళ ప్రతినిధులు వెండి నాగభరణం బహుకరించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళా సంఘం సభ్యులు రూ.76 వేల విలువైన వెండి నాగభరణం స్వామివారికి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఆలయ అర్చకులు బి.వి.యన్ శాస్త్రి,ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు గుంటుపల్లి ప్రభాకర్, రాపాక అనిల్, కొత్తకొండ గణేష్, కొంగర హైమావతి సమక్షంలో సమర్పించారు. విశేష పంచామత రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం పరమశివుడికి పవిత్రమైన మహాశివరాత్రి రోజు అలంకరించారు. ఆర్యవైశ్య సంఘ వరపతి సంఘం మహిళలు పొదుపు వేసుకొని పోగు చేసిన నిధులతో ఏకాభిప్రాయంతో శివునికి నాగ పడగను చేయించినట్టు తెలిపారు. కార్యక్రమములో మారం సునీత, అనంతుల కల్పన, అనంతుల విశాలి, గోరంటల రాధా, దొడ్డ కవిత, తాటిపల్లి సురేఖ, గుమ్మడవెల్లి స్వరూప, దొడ్డ హైమావతి, దొడ్డ సంధ్యారాణి ,దొడ్డ లక్ష్మీ సుధా, నంగునూరు ఉమారాణి, నంగునూరి శైలజ, సావిత్రి ,తాటి పెళ్లి లావణ్య ,చిదురాల లలిత, దుబ్బ పార్వతి, గన్ను పద్మలత, గన్ను శివరంజని, స్మిలిత, దాచేపల్లి కవిత పాల్గొన్నారు.



'తూర్పు'లో మహిళా కృతజ్ఞత ర్యాలీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

జన్ను పరంజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలు పోచమ్మ మైదాన్ జంక్షన్ నుండి ఎంజీఎం సర్కిల్ వరకు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ జన్ను పరంజ్యోతి ఎంజీఎం సర్కిల్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం వల్ల మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జన్ను పూర్ణ ప్రసన్న నాయకులు గిన్నారం రాజు, బోట్ల ప్రసాద్, సౌరం అభిలాష్, కోగిల సుధాకర్, వస్కుల విజయ్, వినయ్, ప్రమీల, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఎస్సార్ నగర్‌లో బొడ్రాయికి భూమి పూజ

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎస్సార్ నగర్‌లో శుక్రవారం భూలక్ష్మి సమేత భువనేశ్వరస్వామి బొడ్రాయి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు బొడ్రాయి కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఏప్రిల్ 11వ తేదీన దంపతులచే హోమాలు, జలాధివాసం, 12న అభిషేకము, కుంకుమార్చనలు, ధాన్యాదివసము, 13న విగ్రహ ప్రతిష్టాపన, భూలక్ష్మి భువనేశ్వర స్వామి శాంతి కళ్యాణము జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆహ్వానించారు. వేద పండితుడు శ్రీ నిత్య నిర్మలానంద యాత్ర యోగేశ్వరస్వామి, పురోహితుడు రాచర్ల రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, నగర కార్యదర్శి భాష్మియా, 14వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంతియాజ్, బొడ్రాయి కమిటీ సభ్యులు కేతిరి రాజశేఖర్, అంబాల సత్యం, పసులాది మల్లయ్య, ముడుసు నరసింహ, తాళ్లపల్లి రహేళ, మచ్చర్ల స్టాలిన్, కొత్తకొండ రాజు, దామెర కష్ణ, ఆడెపు అశోక్, ప్రభాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



పీఆర్టీయూ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

నవతెలంగాణ -నెక్కొండ

పీఆర్టీయూ నెక్కొండ మండల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గురువారం స్థానిక భవితా సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంఈఓ రత్నమాల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు ప్రతాప్ సింగ్, యాకూబ్‌రెడ్డిలు మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు చెప్పారు. మహిళలు గృహిణిగా భాద్యతలతో పాటు ప్రతి రంగం లో తమ ప్రతిభను చాటుతూ అవని నుండి అంతరిక్షం వరకు తమ ఉనికిని ప్రపంచానికి చాటుతూ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ప్రత్యేకంగా నెక్కొండ మండలంలో పిఆర్టియూ ఆధ్వర్యలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు పెద్ద సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు హాజరవ్వడం సంతోకరమన్నారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలు ఉదయశ్రీ, దీక్షకుంట హై స్కూల్ హెచ్ఎం హేమమాలిని, కేజీబీవీ ప్రత్యేకధికారి రజిత, సుకన్య, వినీత పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని మోత్యా తండాలో విద్యుత్‌షాక్‌తో గాయాల పాలైన భూక్యా జశ్వంత్ వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ జశ్వంత్‌ను పరా మర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సాయంతో వైద్య పరంగా సాయం కోసం తమ దష్టికి తీసుకువెళ్లి ఆదు కుంటామని చెప్పారు. ఆయన వెంట ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము రమేష్, అన్నారం పెద్ద తండా బూత్ కన్వీనర్ మోహన్ నాయక్, అంజి నాయక్, రవి, తదితరులు ఉన్నారు.

మూడునెలల్లో అధికారంలోకి బీఆర్‌ఎస్ : మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి



నవతెలంగాణ-పరకాల

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజా వ్యతిరేకత మొదలైందని వచ్చే మూడు నెలల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని కుంకుమేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో సమావేశమై మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులను పార్టీ ఫిరాయింపులతో బలవంతపు బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదని ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు నా బలం, బలగం వారికి ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉండి తోడుంటానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల వాగ్దానాలను నెరవేర్చాలని, ప్రజాపాలన మీద దృష్టి సారించి నిరుపేదల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.

కాంగ్రెస్ అంటేనే రైతుల వ్యతిరేక పార్టీ అని, ఇచ్చిన వాగ్దానాలను నమ్మించి ప్రజలను మోసం చేయడంలో ప్రపంచంలోనే ఎవరు లేరని అన్నారు. రాబోయే రోజుల్లో లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటమి తప్పదన్నారు. ఈ సమావేశంలో నాయకులు మడికొండ శీను, సంపత్, సారంగపాణి, దామెర మొగిలి, నవీన్, రమణారెడ్డి, నరసింహారెడ్డి, తిరుపతిరెడ్డి, బట్టు రవి మహిళా నాయకులు గంట కళావతి, శనిగరపు రజని తదితరులు పాల్గొన్నారు.

ఓం నమో.. శివ రుద్రాయా..!

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఓం నమో.. శివ రుద్రాయా.., హర హర మహాదేవ.. అంటూ ఉమ్మడి ఓరుగల్లు జిల్లాలోని శైవక్షేత్రాలు.. శివాలయాలు మార్మోగాయి. శంభో శంకర.. అంటూ భక్తజనం పోటెత్తారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. భక్తజనం ఓంకారనాదంతో ఆలయాలన్నీ పులకించాయి. ఈ నోట విన్నా శివ నామస్మరణయే.. ఎక్కడ చూసినా భక్తి భావమే.. శుక్రవారం వేకువజాము నుంచే ప్రముఖ శైవక్షేత్రాలు, శివాలయాల్లో అభిషేక ప్రియునికి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాలైన హనుమకొండ వేయి స్తంభాల దేవాలయంలోని శ్రీ రుద్రేశ్వరస్వామి, శ్రీ సిద్దేశ్వర స్వామి, కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరస్వామి, మడికొండ మెట్టుగుట్టలోని శ్రీ రామలింగేశ్వర స్వామి, రంగంపేటలోని శ్రీ సర్వేశ్వర స్వామి, రామప్ప లోని శ్రీ రామలింగేశ్వర స్వామి, కురవి లోని శ్రీ వీరభద్రేశ్వర స్వామి, అయినవోలులోని శ్రీ మల్లికార్జున స్వామి, పాలకుర్తి లోని శ్రీ సోమేశ్వర స్వామి, బచ్చన్నపేటలోని కొడవటూరు శ్రీ సిద్దేశ్వరస్వామి.. తదితర క్షేత్రాలు భక్తజనులచే కిటకిటలాడాయి. వేదపండితుల మంత్రోచ్చారణలు.. మంగళవాయిద్యాలు.. భక్తజనుల జయజయ ధ్వానాలనడుమ.. ఆదిదంపతుల కళ్యాణ క్రతవును వైభవోపేతంగా నిర్వహించారు.శివపార్వతుల కళ్యాణ వేడుకలను విశేషసంఖ్యలో హాజరైన భక్త జనులు కనులారా వీక్షించి తరించి తన్మయత్వం చెందారు. మామిడి తోరణాలు, విద్యుత్ దీపాలకాంతులతో ఆలయాలు కొత్త హంగును సంతరించుకున్నాయి. ఓం నమశ్శివాయ..పంచాక్షరిమంత్రం ప్రతిధ్వనించింది. డమరుక నాదాలు మారుమోగాయి.. ఊరువాడ హరహర మహాదేవ నామస్మరణతో పులకించిపోయింది. నీలకంఠుడికి భక్తులు ప్రణమిల్లారు. భక్తులు మహిళలు వేకువజాము నుంచే సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించి.. అభిషేకాలు, హోమాలు వంటి విశిష్ట పూజలను నిర్వహించారు. భక్తులు ఉపవాస దీక్ష ఆచరించి రాత్రి జాగరణ చేశారు.జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాలను ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ఉన్నతాధికారులు సందర్శించి ఆది దేవుడిని దర్శించుకున్నారు.

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించగా ఆర్టీసీ సంస్థ భక్తుల సౌకర్యార్థం శైవక్షేత్రాలకు బస్సు సౌకర్యం కల్పించింది.

విద్యార్థి వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీజేపీ ప్రభుత్వం

- ఏఐఎస్‌ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్ స్టాలిన్



నవతెలంగాణ-హనుమకొండ

రాజ్యాంగ మౌళిక సూత్రాలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యావిధానం (ఎన్ఈపి) -2020 లోపాలపుట్ట అని విద్య కాషాయీకరణ, విద్య ప్రైవేటీకరణ, విద్య వికేంద్రీకరణ కోసమే నూతన విద్యావిధానమని ప్రజలందరూ దీనిని తిరస్కరించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్ స్టాలిన్ అన్నారు. శుక్రవారం హన్మకొండ బాలసముద్రంలోని స్థానిక ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్ స్టాలిన్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్‌లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా నద్దునూరి అశోక్ స్టాలిన్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్యతరగతి వర్గాలకు విద్యను దూరం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర విభజన హామీలను అమలు చేయడంలో బీజేపీ విఫలమైందని, ఎన్ఈపి రద్దుకై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సంతకాల సేకరణ చేపట్టడంతోపాటుఉద్యమాలు చేస్తుందన్నారు. నూతన విద్యావిధానంపేరుతో విద్యను కషాయీకరణ చేస్తున్నారని విద్యను ప్రైవేటీకరణ చేయడం కోసమే కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానం రూపొందించిందని అన్నారు. దేశంలో జాతీయ విద్యావిధానం వల్ల దాదాపు 90శాతం విద్యార్థులు నాణ్యమైన విద్యపొందే హక్కును కోల్పోతారని, విద్యా వ్యాపారీకరణ వలన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు సామాజిక న్యాయం దూరం చేస్తూ, రాష్ట్రాల హక్కులను కాలరాసే విధంగా వుందని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు.

బీజేపీ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానం దేశంలోనే సుసంపన్నమైన, వైవిధ్యభరితమైన భిన్నత్వంలో ఏకత్వానికి బదులు విద్యాకాషాయికరణ హిందుత్వ ఆధారిత రాజ్యాన్ని, సమాజాన్ని స్థాపించడానికి బాటలువేస్తుందన్నారు. ఈ విద్యా విధానంలో ప్రైవేటు విశ్వవిద్యాలయలను, విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతిస్తారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా నూతన జాతీయ విద్యావిధానం వ్యతిరేకిస్తున్నట్లు అసెంబ్లీ తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్ఇపి రద్దుకై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమం సుభాష్ చంద్రబోస్ జయంతి అయిన జనవరి 23 నుండి భగత్‌సింగ్ వర్ధంతి రోజు అయిన మార్చి 23వరకు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎపి రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కాజీపేట రైల్వే వ్యాగిన్, బయ్యారం ఉక్కు పరిశ్రమలను అమలు చేయకుండా, తెలంగాణ రాష్ట్రానికి విద్యా సంస్థలను కేటాయించకుండా బిజెపి ప్రభుత్వం కక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. శివాని కళాశాల విద్యార్థిని మృతిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న రూ.5500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్ లను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రహమాన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉట్కూరి ప్రణీత్‌గౌడ్, భాషబోయిన సంతోష్, రాష్ట్ర నాయకులు వెంకటేష్, రవితేజ, చరణ్ యాదవ్, సందీప్‌లు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గ్రేటర్ వరంగల్ పరిధిలోని పదో డివిజన్ సిద్దేశ్వర కాలనీ, పద్మాక్షిమ్మగుట్ట ప్రాంతంలో సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కెపిఫౌండేషన్ వారి ఆర్థిక సహాయ సౌజన్యంతో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సిరి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డాక్టర్ పరికి సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైల్డ్ వెల్ఫేర్ కమిటి చైర్పర్సన్ అనిల్ చందర్ రావు, సామాజిక కార్యకర్త మెరుగు బాబుయాదవ్, శాజ వెల్ఫేర్ సెక్రెటరీ ప్రొఫెసర్ కుమారస్వామి, సుధా మాధురి మహిళ ఎన్జీఓ కొత్తవాడ, కెపి ఫౌండేషన్ ప్రతినిధులు శేషి కుమార్, స్వరూప, మహిళలు , టీచర్ భాగ్య, స్వప్న, అర్చన, శిరీష, శ్వేత, రాధిక, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

డిస్నీలాండ్‌లో స్వయం పరిపాలన

నవతెలంగాణ-దామెర



మండలం ఓబులాపూర్ డిస్నీ లాండ్ ఈటెక్నో పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలనదినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో 84 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒకరోజు ఉపాధ్యాయ వృత్తిలో జీవించి తోటి విద్యార్థులకు ఎంతో చక్కగా పాఠాలు బోధించారు. వివిధ సబ్జెక్టుల వారీగా ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు పాఠశాల ముఖ్య సలహాదారులు డి.మల్లయ్య, డి.సదయ్య, బి.లక్ష్మీనివాసంలు బహుమతులు అందించి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి డైరెక్టర్లు రాకేష్, దినేష్ చందర్‌లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో ప్రశంసనీయమైనదని దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉన్నదని అలాంటి ఉత్తమ పౌరులు తయారు చేసేవారు ఉపాధ్యాయులేనన్నారు.

ఉత్తమ వివోఏకు ఘన సన్మానం

నవతెలంగాణ-ఐనవోలు



హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలోని పంతిని గ్రామంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను స్నేహ స్వశక్తి మహిళా సంఘం సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహీత శ్రీరామ్ గ్రామైక్య సంఘం వివోఏ కోదాటి మంజులకు పుష్పగుచ్చం అందించి శాలువతో ఘనంగా సన్మానించారు. మహిళలందరూ పరస్పరం స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో వర్ధన్నపేట సెర్ప్ సిసి గోలి కొమరయ్య సాయిరాం గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు బండి లక్ష్మీ భవాని స్నేహ మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు నస్కూరి దీపిక, జన్ను సంతోష్ మాత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

80 ఏళ్ల వృద్ధ మహిళకు ...

నడికుడ : మండలంలోని సర్వపూర్ గ్రామంలో ఇంటర్నెషినల్ ఉమెన్స్ డే సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు భోగి చెన్నయ్య, దండు సాంబయ్య, కుర్ల రాజేందర్ భోగి లక్ష్మణ్ ఆధ్వర్యంలో గ్రామంలో అధిక వయసు గల అన్నేబోయిన బుచ్చమ్మ (80)ను కాంగ్రెస్ నాయకురాలు భోగి రాధిక, దౌల్తాబాజి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శ్రావ్యల చేతుల మీదుగా శాలువా కప్పించి ఘనంగా సన్మానించారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు







నవతెలంగాణ-శాయంపేట

నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించి అభివద్ధి చెందాలని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సుభాషినిదేవి అన్నారు. శాయంపేట ఎస్సీ బాలికల వసతి గృహంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మహిళా ఉపాధ్యాయులు ప్రిన్సిపల్ సుభాషిని దేవిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించినప్పుడే ఆ కుటుంబ ఆర్థికంగా ఎదుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంత, త్రివేణి, ఫరీదా, లలిత, స్వప్న, రజిని, అనూష, అమత, మమత, శ్రీలత,రేణుక,సుమలత,శ్రీజ,విజయలక్ష్మి పాల్గొన్నారు.

సీఎస్ఐ చర్చిలో వేడుకలు ...

మండల కేంద్రంలోని సీఎస్ఐ అసెన్షియన్ చర్చిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేరళ నుండి వచ్చిన పాస్టర్లు రెవరెండ్ జాకప్ డానియల్, రెవరెండ్ ప్రతీష్, రెవరెండ్ సామ్‌జార్జ్, స్థానిక సంఘ కాపరి పాస్టర్ డి.అనిల్‌కుమార్, ప్రవళిక, మిషన్ ఉమెన్స్ సెక్రెటరీ జ్యోత్స్న, డీసీసీ మెంబర్ మణిమాల, చర్చి సెక్రటరీ పాల్, సంఘపెద్దలు బాబు, మోహన్‌లు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మహిళలను శాలువాలతో సత్కరించారు. పురుషులతో సమానంగా మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని, ఉన్నతాధికారులుగా, రాష్ట్ర మంత్రులుగా మహిళలు రాణిస్తున్నారని కొనియాడారు.

మున్సిపల్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ...

పరకాల : మహాశివరాత్రి, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం మున్సిపల్ కౌన్సిలర్లు శనిగరపు రజినినవీన్, చందుపట్ల సుజాతసాయి తిరుపతి రెడ్డి, బండి రమాదేవిల ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి సతీమణి జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మానవ మాతత్వ విలువలకు పురుడు పోసేది మహిళ అని అలాంటి మహిళలను సమాజంలో గౌర వించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రోజురోజుకీ సమాజ విలువలు అంతరించిపోతున్న తరుణంలో వాటిని కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మాతృత్వపు విలువలను పెంపొందించుటకు ప్రతి ఒక్కరు కషి చేసినప్పుడే సమాజ విలువలు పెరుగుతాయని, మహిళల పట్ల గౌరవం పెరుగుతుందన్నారు. నేటి సమాజంలో అన్ని రంగాల్లో స్త్రీ శక్తి ఆదిపరాశక్తిగా అవతరించి అన్నిరంగాల అభివృద్ధిలో భాగస్వాములు అవడం గర్వకారణం ఉందన్నారు.

అనంతరం మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ భవాని కుమ్మేశ్వర ఆలయం, చెన్నకేశవ ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం చల్లా జ్యోతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ మహిళ అధ్యక్షురాలు గంట కళావతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలి : జీఎంపీఎస్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



గొర్రెలు మేకల పెంపకం దారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి వారికి ఇచ్చిన హామీని అమలు చేయాలని మంత్రి కొండా సురేఖను జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య కోరారు. శుక్రవారం జీఎంపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేవాదాయ అటవీశాఖ మంత్రివర్యులు కొండ సురేఖ నివాసంలో సంఘం ప్రతినిధి బందం కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కే.లింగయ్య మాట్లాడుతూ గొర్ల పంపిణీకి బదులు రెండు లక్షల నగదు బదిలీ చేస్తామని ఎన్నికలలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయాల న్నారు. ఎన్నికల ముందు లబ్ధిదారులందరికి ఖాతాల్లో రూ.2 లక్షలు నగదు బదిలీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం నగదు బదిలీ అమలు చేయాలని, గొర్ల మేకల పెంపకం దారులకు (యాదవులకు)ఉపయోగపడే విధంగా హనుమకొండ జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించి సంఘం భవనం నిర్మించాలని మంత్రిని కోరారు. గొర్ల పంపిణీలో జరిగిన అవినీతిపై విచారణ పేరుతో పంపిణీ చేయవలసిన నగదు బదిలీని ఆపడం సరైనది కాదని వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో రూ.2 లక్షలు జమ చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే ప్రమాద వశాత్తు మరణించిన గొర్రె, మేకల పెంపకం దారులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి, ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. 550, 1016 జీవోల ప్రకారం ప్రభుత్వ భూములు, చెరువు శిఖాలను, తుమ్మ చెట్లను సొసైటీలకు ఇవ్వాలి అన్నారు. చదువుకున్న యువతి, యువకులకు 70 శాతం సబ్సిడీతో బ్యాంకుతో సంబంధం లేకుండా రుణాలు ఇవ్వాలన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని హనుమకొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ గొల్ల కురుమలకు గొర్రెలు నగదు బదిలీ ద్వారా గొల్ల కురుమల అకౌంట్లో 2.లక్షలు నగదు బదిలీ విషయం ప్రభుత్వం దష్టికి తెచ్చి మొదటి ప్రాధాన్యత ఇచ్చి అమల అయ్యేవిధంగా కషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు బంక సరళ సంపత్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్ బి.భరత్ కుమార్, జిల్లెల్ల కృష్ణమూర్తి, కొమ్మనబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శివపార్వతులకు ఎమ్మెల్యే రేవూరి పట్టు వస్త్రాల సమర్పణ

నవతెలంగాణ-పరకాల



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి 7గంటల సమయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి దంపతులు శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయ శివపార్వతులకు పట్టు వస్త్రాలతో రాగ ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంపత్‌శర్మ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణాన్ని అత్యంత వైభవకతంగా ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి కుంకుమేశ్వర ఆలయ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ శివ నామ స్వరంతో ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజించబడినప్పుడు సుఖశాంతులు కలుగుతాయని, అభివద్ధి చెందుతారని అన్నారు .ఎక్కడైతే మనశ్శాంతి లభిం చబడుతుందో అక్కడే వ్యక్తి అభివృద్ధి చెందడానికి పునాది అవుతుంది. శివపార్వతుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల గకుండా చూడాలని అర్చకులను, అధికారులను,పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించడం మన సంప్రదాయం ...

అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని కుంకుమేశ్వర ఆలయంలో శివరాత్రి వేడుకలను పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో ఎప్పుడైతే ఎక్కడైతే మహిళలను గౌరవించబడితే అక్కడే దేవుడు పూజించబడతారని అన్నారు. ప్రతి ఇంట్లో మహిళలను గౌరవించబడినప్పుడే మనం అభివద్ధి చెందుతామని అన్నారు. అనంతరం మహిళలందరికీ మహాశివరాత్రి, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల శుభాశీస్సులు తెలిపారు .ఈ కార్యక్రమంలో నాయకులు దేవేందర్ రెడ్డి ,దేవేందర్ గౌడ్ ,కొయ్యడ శ్రీనివాస్, కౌన్సిలర్ పంచగిరి జయ -హరి, కొలుగూరి రాజేశ్వరరావు ,రబ్బాని ,బొబ్బిలి తదితరులు పాల్గొన్నారు.

అదాలత్ చోటి మసీద్ ప్రారంభం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హన్మకొండ 51వ డివిజన్‌లో అదాలత్ సెంటర్ వద్ద పునర్నిర్మాణం చేసిన మస్జిదే ఖుర్ద్(చోటిమస్జిద్)ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రిటైర్డ్ చీఫ్ కన్జర్వేటర్ మొహమ్మద్ జలాలుద్దీన్ అక్బర్ సాహెబ్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, ఎంఎల్‌సీ సియాసత్ ఎడిటర్ ఆమీర్ అలీఖాన్ శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఖాజా మొహినుద్దిన్, ముఫ్తీఒమర్ అబిదీన్, హాఫిజ్ పీర్ ఖాలీక్ అహ్మద్ సబీర్, ఆజంఅలీ, మౌలానా హారూన్‌రషీద్, మౌలానా అబ్దుల్‌సత్తార్, మౌలానా ఫసిఉద్దిన్, మౌళఅబ్దుల్ అజీ, కన్వీనర్ మౌలానా అతీఖుర్ రహమాన్, మదరసా అబూ బాకర్ సిద్దిఖి, మక్సూద్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్‌పీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఎన్నికల సమయంలో పొత్తులు సహజమని బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్‌పీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీఎస్ఎఫ్ కేయూ ఇంచార్జ్ బొట్ల మనోహర్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్‌డిఎఫ్ పెట్టి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన ఆకునూరి మురళీ మీరు బీఎస్పీ, ఆర్ఎస్‌పి గురించి మాట్లాడడం విడ్డురాం ఉందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల ఐక్యత కోసం కృషి చేస్తున్న ఆర్ఎస్ పితో కలిసి నడవాలన్నారు. ఈ కార్యక్ర మం లో బీఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు పృథ్వీరాజ్, అఖిల్‌యాదవ్, సృజన్, వేణు, భరద్వాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వరికోల్‌లో ఎమ్మెల్సీ పోచంపల్లి పర్యటన



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని వరికోల్‌గ్రామంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి పర్యటనలో భాగంగా స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఆరెకులస్తులకు శివాజీ విగ్రహ భూమి పూజ నిర్వ హించారు. అలాగే గ్రామంలోని ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి నాయకులతో రానున్న ఎన్నికలపై చర్చించి ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడద్దని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మనోధైర్యాన్ని అందించారు. అందరం పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు స్కూటీలను అందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మహా శివరాత్రి

- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-జనగామ

శివాలయాలన్నీ శివనామ స్మరణతో మారుమోగాయి. శివరాత్రి పండుగ సందర్భంగా జిల్లాలోని శివాలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమకు మంచి జరగాలని కోరుకుంటూ ఉపవాస జాగారాలతో శివాలయాల్లో మహిళలు, ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనగామ పట్టణంలోని పాత బీట్ బజార్, మార్కెట్ యార్డ్, హైదరాబాద్ రోడ్డు తదితర ప్రాంతాల్లోని శివాలయాల్లో ప్రజలు శివరాత్రి ఉత్సవాలను నిర్వహించారు. జనగామ మండలం చీటకోడూరు గ్రామంలో శ్రీ పంచకోసు రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయంలోని శివలింగానికి అభిషేకాలు చేశారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

దివ్యాంగులు ఆర్థికాభివృద్ధిని సాధించాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-పాలకుర్తి

దివ్యాంగులు ఆర్థిక అభివృద్ధిని సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్కూటీలతో పాటు ఇద్దరు దివ్యాంగులకు 50 వేల చొప్పున, ఒకరికి మూడు లక్షల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి దివ్యాంగుడు ఆర్థికంగా అభివృద్ధి చెంది సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఎంపీటీసీలు కమ్మగాని పుష్పలీల, ఎడవల్లి పురుషోత్తం, పాలకుర్తి ప్రత్యేక అధికారి, జిల్లా శిశు సంక్షేమ అధికారి జయంతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, ఎంపీడీవో ఆకుల రాములు, ఐసిడిఎస్ సూపర్వైజర్ మల్లీశ్వరి, సురేష్ నాయక్, హరిలాల్ నాయక్, భాస్కర్ నాయక్, మణెమ్మ పాల్గొన్నారు.



మహేందర్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : కే.ఈశ్వర్‌రావు

నవతెలంగాణ-జనగామ

విద్యుత్ ప్రమాదంలో మరణించిన లింగాలగణపురం మండలం వనపర్తి గ్రామానికి చెందిన అన్‌మాన్ విద్యుత్తు కార్మికుడు వంచ మహేందర్ రెడ్డి కుటుంబానికి తగిన నష్టపరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే.ఈశ్వర్ రావు డిమాండ్ చేశారు. మహేందర్‌రెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని శుక్రవారం డిఈ లక్ష్మీనారాయణ రెడ్డికి యూనియన్ నేతలతో కలిసి అందజేశారు. అనంతరం జనగామ పట్టణంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జనగామ సర్కిల్ సమావేశం ఎం.కుమారస్వామి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా కే.ఈశ్వర్‌రావు పాల్గొని మాట్లాడారు. మహేందర్ రెడ్డి కుటుంబాన్ని యూనియన్ నేతలతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదం జరిగిన తీరు అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ స్థితి చాలా దారుణంగా దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి తల్లి వినోద కాలు సర్జరీతో మంచానికి పరిమితమైందని, తండ్రి సోమి రెడ్డికి రెండు కళ్ళు కనపడవని, అతని భార్య దివ్య గర్భిణీ. ఇలాంటి స్థితిలో మహేందర్ రెడ్డి మరణం వారి కుటుంబానికి తీరని లోటన్నారు. తన కొడుకు మరణిస్తే చివరి చూపు కూడా చూడలేకపోయామని తల్లిదండ్రులు బోరున విలపించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు వారిని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు పలకరించలేదన్నారు. 15 ఏళ్ల నుండి తన కొడుకుతో పని చేయించుకున్న అధికారులు అన్యాయం చేశారని తమ గోడు వెలిబుచ్చారని తెలిపారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన మహేందర్ రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం విద్యుత్ శాఖ ద్వారా వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, అతని భార్యకు విద్యుత్ సంస్థలో శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని కోరారు.



జనగామ సర్కిల్ నూతన కమిటీ ఎన్నిక...

తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జనగామ సర్కిల్ నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు కె. ఈశ్వర్ రావు సమక్షంలో శుక్రవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రాపర్తి రాజు, అధ్యక్షులుగా ఎం.కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్.భగవాన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా బి.శ్రీను, బి.శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా ఆర్.శ్రీకాంత్, సహాయ కార్యదర్శులుగా సిహెచ్. కమలాకర్, జి.సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.చంద్రమౌళి, కొత్తపల్లి శ్రీనివాస్, కోశాధికారిగా కోట అనిల్, కమిటీ సభ్యులుగా సిహెచ్. విశ్వనాథ్, కే.కనకయ్య, ఆర్.కరుణాకర్ రెడ్డి, సిహెచ్.సురేష్, బి.రమేష్, పి.రాజు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సర్కిల్ కార్యదర్శి ఏ.పూర్ణ చారి పాల్గొన్నారు.



అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

- అంబేద్కర్ యూత్ కమిటీ అధ్యక్షుడు బాబు

నవతెలంగాణ-జఫర్‌గడ్

యువత అంబేద్కర్ ఆశగాలకు అనుగుణంగా పనిచేయాలని, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని అంబేద్కర్ యూత్ కమిటీ అధ్యక్షుడు ఇల్లందుల బాబు అన్నారు. మండలంలోని కూనూర్ గ్రామంలో అంబేద్కర్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగాఎన్నుకోవడంజరిగింది.అంబేద్కర్ నూతన యూత్ కమిటీ అధ్యక్షులు ఇల్లందుల బాబు, ఉపాధ్యక్షులు ఇల్లందుల సతీష్(కిషన్), కార్యదర్శి ఇల్లందుల నవీన్(పెద్దికొడుకు), ప్రధాన కార్యదర్శి దాట్ల అనిల్ (చిన్న), ఇల్లందుల కుమార్(వడ్డేపల్లి), ప్రచార కార్యదర్శులు ఇల్లందుల ప్రశాంత్, మునిగాల మహేష్, ఇల్లందుల కరుణాకర్(డీజిల్), తటికాయల దయాకర్, ఇల్లందుల జాన్, బరిగెల రవితేజ, ఇల్లందుల సతీష్ (మొట్టు), ధాట్ల వేణు, దాట్ల బాబు(రెబల్), బరిగెల రవికుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కలకోట భాస్కర్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నర్మెట్ట

మండలంలోని మచ్చుపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పుప్పాల బ్రహ్మచారి గతకొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు ఓబీసీ సేల్ రాష్ట్ర కార్యదర్శి పరిదుల యాదయ్య గౌడ్ ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భుక్య జయరాం నాయక్, గ్రామాధ్యక్షుడు జడల రమేష్ గౌడ్, గొల్లపల్లి అంజయ్య గౌడ్ నగేష్, కొంపెల్లి రాజు, బుర్ర నరేష్, కాసు చంద్రయ్య, చింతకింద ప్రవీణ్, రాయరపు చంద్రయ్య, పర్షరాములు, శివకుమార్ తదితరులు పరామర్శించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు పెద్ది రాజిరెడ్డి వారి కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొంపెల్లి రాజు, బీఆర్ఎస్ మండల సంయుక్త కార్యదర్శి గుండేటి రాజశేఖర్, బైరగొని రాజు గౌడ్, గ్రామ యూత్ అధ్యక్షులు పులి రాజు, భాస్కుల రాజకుమార్, లింగాల రమేష్, నాగపురి రాజు, నగేష్, జడల రాజు, నూనెముంతల పరశురాములు, గొల్లపల్లి చిన్న కుమారస్వామి, బావండ్ల రాజు, గుండేటి రామచందర్, గొల్లపల్లి గౌడ్, కొంపెల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట

- చాకలి ఐలమ్మ పోరాట పౌరుషాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి
- రాజకీయాల్లోకి వస్తానని అనుకోలేదు
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

మహిళ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, మహిళలందరూ అన్ని రంగాల్లో రాణించినప్పుడే మహిళ సమాజానికి సార్థకత ఉంటుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో నాలుగింటిని మహిళల కోసమే అమలు చేశారని తెలిపారు. మహిళకు మహిళే శత్రువు అని అంటారని, మహిళకు మహిళ శత్రువు కాదు మిత్రువు అని నిరూపించడానికి 2023 నవంబర్ 30న జరిగిన శాసనసభ ఎన్నికలే నిదర్శనం అన్నారు. ప్రతి మహిళ చాకలి ఐలమ్మ పోరాట పౌరుషాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో ప్రశ్నించే హక్కు



అడిగే హక్కు మహిళలకే ఉందని, మహిళల్లో తెలియని శక్తి దాగి ఉంటుందని తెలిపారు. ప్రతి కుటుంబంలో కష్టాలు సుఖాలు ఉంటాయని, కష్టాలకు ప్రేమానురాగాలకు పాలకుర్తి నియోజకవర్గం ఆదర్శంగా నిలిచిందన్నారు. మహిళ అభ్యున్నతి కోసం అమెరికా తరహాలో మహిళా సాధికారత తెలుగు అసోసియేషన్ సంస్థను పాలకుర్తి నియోజకవర్గంలో ప్రారంభిస్తున్నామని తెలిపారు. విద్యార్థినీలను పనుల్లో పెట్టరాదని,పాఠశాలలకు పంపకుండా డ్రాప్‌అవుట్ చేయరాదని సూచించారు. పురుషులకు ధీటుగా మహిళలు ఎదగాలని, 29 రోజుల్లో 45 ఏళ్ల చరిత్రను మట్టుపెట్టి పాలకుర్తి ఎమ్మెల్యేగా విజయం సాధించడం పాలకుర్తి నియోజకవర్గ మహిళా చైతన్యానికి నిదర్శనం అన్నారు. పదవ తరగతి ఇంటర్ చదువు పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు 25 రోజులపాటు ఉచిత శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. రాజకీయాల్లోకి వస్తానని అనుకోలేదని, మహిళల అండదండలే చట్టసభలకు పంపించాయని తెలిపారు. అంతకుముందు అంగన్వాడి మహిళలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవినేని లక్ష్మీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి జయంతి, పాలకుర్తి ముత్తారం ఎంపీటీసీలు కమ్మగాని పుష్పలీల నాగన్న, బొమ్మగాని మానస భాస్కర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఉష, మండలాధ్యక్షురాలు బండిపెళ్లి మనమ్మ లావుడియా మంజుల, ధరావత్ రోజా, ఐసిడిఎస్ సూపర్వైజర్ మల్లీశ్వరి, అంగన్వాడి సంఘం రాష్ట్ర నాయకురాలు ముస్కు అరుణ, మల్లంపల్లి మాజీ సర్పంచ్ గిరగాని హేమలతలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బస్సులో ప్రయాణం...

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు పాలకుర్తి నుండి తొర్రూరు వరకు ఆర్టీసీలో ప్రయాణం చేస్తూ అంగన్వాడి మహిళలతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలేక పోతున్నాయని తెలిపారు. విమర్శలు చేసే ప్రతి ఒక్కరిని మహిళలు ప్రతిఘటించాలని పిలుపు నిచ్చారు.

నిరుపేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

- సీపీఎం మండల కార్యదర్శి నరేందర్

నవతెలంగాణ-జనగామ

ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి ఐదు లక్షలు చెల్లించి ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఎం జనగాం మండల కార్యదర్శి బోర్డ్ నరేందర్ డిమాండ్ చేశారు. సీపీఎం జనగామ మండల కమిటీ సమావేశం తాండ్ర ఆనందం అధ్యక్షతన శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో బోడ నరేందర్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానలు అమలు చేసి ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.గ్రామాల్లో కనీస సౌకర్యాలు త్రాగునీరు అందించి డ్రైనేజి సమస్య పరిష్కరించాలన్నారు. అన్ని గ్రామాల చెరువులు దేవాదుల కాలువల ద్వారా నీళ్లు నింపి ఎండిపోతున్న పంటలను కాపాడాలన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిలు స్పందించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో రోడ్లు మొత్తం పాడైయి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సీసీ రోడ్లు వేసి గ్రామాలకు వెళ్లే లింకు రోడ్లు బీటి రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పోత్కానూరి ఉపేందర్, నాయకులు రామావత్ మీట్య నాయక్, బేజారబోయిన మల్లేష్, గుండెల్లి రాజు, దాడిగే రాజు, రామాసొక్క తదితరులు పాల్గొన్నారు.

ఎండి పోతున్న పంటలకు నీరందించాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

ఎండిపోతున్న పంటలకు ప్రభుత్వం వెంటనే రిజర్వాయర్ ద్వారా చెరువులు కుంటలు నింపి పంట పొలాలకు నీరందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. మండలంలోని తిమ్మాపూర్, హిమ్మత్‌నగర్ గ్రామాలలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎండిన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ చెరువు ఆయకట్టు పరిధిలోని రైతులు సాగుచేసిన పంటలు నీరు లేక ఎండుతుందన్నారు. నీరు పుష్కలంగా ఉందని రైతులు ఎంతో ఆశగా నాట్లు వేశారు. కానీ వర్షాభావ పరిస్థితుల వల్ల నీరు రాకపోవడంతో రైతులు ఆశలు ఆవిరయ్యాయి. ప్రస్తుతం పంట పొలాలు పొట్ట దశలో ఉన్నాయి. పంటను కాపాడుకోవడానికి రైతు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. అయినా వారి శ్రమ ఫలించడం లేదు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలకు నీళ్లు అందక పచ్చని పొలాలు నిలువునా ఎండుతున్నాయి. ఆరుకాలం కష్టపడి మీరు పొలాలకు అందకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో పచ్చని పొలాలను పశువులను మేపుతున్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని రిజర్వాయర్‌లో ఉన్న నీళ్లను కాలువల ద్వారా చెరువులను కుంటలను నింపి రైతు పొలాలకు నీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెండ్లి యాదగిరి, ఎర్ర రవి, గోనె సోమన్న, జల్లెల సతీష్, బక్కం కరుణాకర్, ఎల్లయ్య, పరుశరాములు, కుడిమాల మల్లేశం, పులి ఆకనాథం, జల్లెల్ల రవి, నీరటి కొమురయ్య రైతులు పాల్గొన్నారు.

ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

- దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి, ప్రముఖులు





నవతెలంగాణ-పాలకుర్తి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాలోని నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులు గుట్టపైకి ఘాట్ రోడ్డు మార్గం నుండి నిర్మించిన క్యూలైన్ ద్వారా దర్శించుకొని అభిషేకాలు, పూజలు నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు దర్శించుకున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిని ఆలయ అర్చకులు వేద మంత్రాలతో స్వాగతం పలికారు. ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి శేష వస్త్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, ఎంపీడీవో ఆకుల రాములు, ఆలయ ఉత్సవ కమిటీ ధర్మకర్త బోనగిరి సాగర్, ఆలయ మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, తీగారం మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్‌లతో పాటు ఆలయ ధర్మకర్తలు, అర్చకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం మహాదానం : ఎమ్మెల్యే...

అన్నదానం మహాదానమని, ఆకలితో ఉన్న వారిని ఆదుకోవడమే అన్నదానానికి స్ఫూర్తి అని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం క్యాంపు కార్యాలయం సమీపంలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు బండిపెళ్లి మనమ్మ లావుడియా భాస్కర్ నాయక్, ఆలయ మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, నాయకులు హరిలాల్ నాయక్, భాస్కర్, రవి నాయక్, శ్రీను నాయక్, భాస్కర్ గౌడ్, ఆలయ ఉత్సవ కమిటీ ధర్మకర్తలు బోనగిరి సాగర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి నియోజకవర్గంలో...

కాంగ్రెస్ వైపు టీఆర్ఎస్ నేతలు చూపు..!?

నవతెలంగాణ-కొడకండ్ల

2023 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు తారుమారై రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలై కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారు. రాష్ట్ర పరిణామంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గంలో రాజకీయ చతురత కలిగిన మాజీ మంత్రి ఎదురులేని సీనియర్ నాయకుడు ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావుకు ప్రజలు చుక్కలు చూపించి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డికి మెజార్టీని పెంచి పాలకుర్తి నియోజకవర్గంలో తిరగరాశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరుకు టిఆర్ఎస్ నాయకులు ఆకర్షితులై పాలకుర్తి నియోజకవర్గంలో టిఆర్ఎస్‌ని వీడి కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నాహాలు జరుపుతున్నారు. మరి కొంతమంది నాయకులు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో పాలకుర్తి నియోజకవర్గంలో బడా పేరు మోసిన నాయకులంతా కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన పేరు మోసిన నాయకులంతా ప్రజా ప్రభుత్వం వందరోజుల లోపే అమలు పరుస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరేందుకు ఎవరి తరహాలో వారు కాంగ్రెస్‌లో చేరేందుకు పావులు కదుపుతున్నారనే విమర్శలు సత్వర వినిపిస్తున్నాయి. కొడకండ్ల మండలం చెందిన బడా నాయకులు, మాజీ సర్పంచులు, టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు అంతా తవ ఉనికిని కాపాడుకునేందుకు అక్రమాలు, అన్యాయాలను కప్పు పుచ్చుకునేందుకు పార్టీని ఫిరాయిస్తున్నట్లు టీ కొట్టుల వద్ద పాన్ షాప్‌ల వద్ద ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. గత ఎన్నికల ముందు పాలకుర్తి నియోజకవర్గంలో టిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో మంత్రి ఉన్నాడనే ధైర్యంతో ప్రజలను బెదిరింపులకు గురి చేయడమే కాక ప్రజల్ని పిప్పి పిల్చి చేసినట్లు, మళ్లీ వారు కాంగ్రెస్‌లో చేరితే ప్రజల పరిస్థితి ఏంటని గుసగుసలాడుకుంటున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపు కోసం చిన్నాభిన్నంగా కార్యకర్తలు నాయకులు పార్టీని బుజస్కందాలపై వేసుకొని గెలిపించినా మా పరిస్థితి ఏంటని కాంగ్రెస్ కార్యకర్తలు అంతర్మథనంలో పడిపోయారేనే విమర్శలు సత్వర వినిపిస్తున్నాయి. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు పార్టీ ఫిరాయిస్తున్న నాయకులపై సముచిత ఆలోచన చేసి పార్టీకి అవసరమా..? లేదా..? వీరితో కాంగ్రెస్ పార్టీకి లాభమా..? నష్టమా..? అనే కోణంలో నిర్ధారించి పార్టీలోకి ఆహ్వానించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు.

తక్షణమే బీఆర్ఎస్ పార్టీకి.. చైర్మన్ పదవికి రాజీనామా చేయాలి

- జెడ్పీటీసీ, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ మున్సిపాలిటీ చైర్మన్ రామచంద్రయ్యతో పాటు వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ రేవతి శంకర్, మాధవి అనిల్, ఇతరులు బీఆర్ఎస్ పార్టీ పదవులకు, కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేయాలని జెడ్పీటీసీ, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం మాజీ మంత్రి దయాకర్ రావు ఆదేశాల మేరకు తొర్రూరు మున్సిపాలిటీ ఆరవ వార్డులో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వార్డు అధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్‌తో పాటు మున్సిపాలిటీ టిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ కుర్ర శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్, సీనియర్ నాయకులు ధరావత్ సింగ్ హాజరై ప్రసంగించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బిక్షతో బీఆర్ఎస్ బీఫామ్‌తో కారు గుర్తుపై గెలిచిన మీకు ఏ మాత్రం నైతికత ఉన్న ఆయా పదవుల్లో కొనసాగే అర్హత లేదన్నారు. ప్రజల దృష్టిలో దిగజారిన తర్వాత మీరు మీ పదవులు ఉన్నా ఒకటే.. ఊడిన ఒకటే అని, మీ రాజకీయ దిగజారుడుతనాన్ని తొర్రూర్ మున్సిపాలిటీ ప్రజలందరూ గమనిస్తున్నారని దుయ్యబట్టారు. 6వ వార్డు అంబేద్కర్ నగర్ వాసులను, ఎంతో శ్రమకోర్చి కలిసకట్టుగా గెలిపించిన పార్టీ నేతలను మోసం చేసి అమ్ముడుపోయిన మీకు తొర్రూరు పట్టణ ప్రజలు రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెప్తారని, పార్టీని నాయకత్వాన్ని మోసం చేసిన మీకు ప్రజలు



రాజకీయ సమాధి కడతారని వారు తీవ్రంగా విమర్శించారు. మున్సిపాలిటీలో మీరు చేసిన అక్రమాలు, దందాలు బయటపడతాయని పదవులు కాపాడుకోవడం కోసమేఅధికార పార్టీలో చేరారని వారు ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేయకుండా వచ్చిన వారిని ఎలా చేర్చుకుంటారని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు.భవిష్యత్తులో కాంగ్రెస్‌ని కూడా మోసం చేసే ప్రబుద్ధులు వీళ్లు, వీరి పట్ల అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు ముఖ్య నాయకులు మంగళపల్లి ఆశయ్య స్వామి, రమేష్, అర్వపల్లి సోమయ్య, యాకయ్య, చంద్రయ్య, ఎల్లయ్య, వీరస్వామి, వెంకన్న, మధు, యువజన నాయకులు మంగళపల్లి వినయ్, దయాకర్, సుధాకర్, అనిల్, నాగరాజు, దారావత్ అరుణ్, రాజు, పృథ్వీరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధితోనే... దేశాభివృద్ధి...

- నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మహిళల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని పత్తేపురం గ్రామంస్థానిక సాయి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 30 మంది మహిళలకు గొర్రెల పెంపకం పట్ల ఏడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈకార్యక్రమంలో నాబార్డు ఏజీఎం ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ మహిళలు వ్యవసాయ రంగంతో పాటు దాని అనుబంధ రంగాలైన గొర్ల, గేదెల మొదలగు పెంపకాల ద్వారా వారు ఆర్థిక అభివృద్ధిని సాధించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు నాబార్డు వ్యవసాయానికి సంబంధించిన అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బ్యాంకుఅందించే శిక్షణను మహిళలుసద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. మండలంలోని కంటేపాలెం, మడిపల్లి, పత్తేపురం గ్రామాల్లో శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. పత్తేపురం ఎస్బిఐ మేనేజర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు బ్యాంకులో అందిస్తున్నటువంటి రుణాలను ఉపయోగించుకొని సకాలంలో తిరిగిచెల్లించి మరల రుణాలు తీసుకొని వారు వ్యాపార రంగంలో రాణించాలని సూచించారు.సాయి స్వచ్ఛంద సంస్థ సీఈవో వెంకన్న మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ సహకారంతో అనేక కార్యక్రమాలు గత పది సంవత్సరాలు నుండి నిర్వహిస్తున్నటు తెలిపారు. మండల పశు వైద్యాధికారి వెంకన్న గొర్రెల పెంపకంలో తీసుకోవాల్సిన మెలకువలను వివరించారు.

కిటకిటలాడిన శివాలయాలు - ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలో శివాలయాలు కిటకిటలాడాయి. మహాశివరాత్రి, మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మహిళలు ఆనందోత్సవాలు జరుపుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా కొరివి మండల కేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ తేజావత్ రామచంద్రనాయక్, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సందర్శించారు. పట్టణంలోని శ్రీపార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివపార్వతులకళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివాలయం అర్చకులు రంగా వజ్జుల సుధాకర శాస్త్రి సునీత దంపతులు, చిట్టా శ్రీకాంత్ శాస్త్రి, ఆలయ ఈవో బిక్షపతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్‌ను ఘనంగా సన్మానించారు. అలాగే పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయం, శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో శివలింగానికి ఘనంగా అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- సీనియర్ సివిల్ జడ్జి సురేష్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. మహబూబాబాద్ మండలంలోని ముత్యాలమ్మగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి మాట్లాడారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యను నేర్చుకోవాలన్నారు. మహిళా విద్యా దేశ అభ్యున్నతికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. జిల్లా కేంద్రంలోని సఖీ, భరోసా సెంటర్ల మహిళా ఉద్యోగులతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి వారి సేవానిరతి, పనితీరుని ప్రత్యక్షంగా చూసి సంతృప్తి చెందారు. జడ్జి వారిని బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు మొగలయ్య, సఖీ కేంద్రం అడ్మిన్ శ్రావణి, లీగల్ అడ్వైజర్ ఉషా, భరోసా లీగల్ అడ్వైజర్ హాసిని, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



మహిళలు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

- అర్బన్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

నేటి ఆధునిక రంగంలో మహిళలు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య అన్నారు. శుక్రవారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ ఆధ్వర్యంలో వివిధరంగాల్లో సేవలు అందిస్తున్న మహిళలను శాలువాలతో సన్మానించారు. మహబూబాబాద్ మాజీ వైస్ ఎంపీపీ పద్మం ఉపేంద్రమ్మ, ఎస్సై మాధవి, ఎస్‌హెచ్‌జీ సభ్యురాలు ఆర్. విజయ, జి.యమున, ఆర్. సమ్మక్క, పి.స్వాతి, సీహెచ్.ఉపేంద్ర, పి.సులోచన, ఆర్.పద్మ, బి.కళావతి, కాంగ్రెస్ మహిళా నాయకులు, మహిళా జిల్లా కార్యదర్శి చెన్నూరు విజయ లక్ష్మి, జిల్లా మండల మహిళా అధ్యక్షురాలు బాతుక స్వర్ణలత, జిల్లా నాయకురాలు నారోజు సత్యమనోరమ, గుగులోతు దేవిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడారు. దేశంలో మహిళలు అన్ని రంగాలలో ముందు ఉన్నారని, మగవాళ్ళతో సమానంగా రాజకీయంగా సామాజికంగా రాణిస్తున్నారన్నారు.

మహిళల హక్కుల పరిరక్షణకు పోరాటాలు

- ఐద్వా అధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గార్ల



ఎన్నో పోరాటాలు, ఎందరో మహానుభావుల త్యాగాలతో శ్రామిక మహిళలు సాధించుకున్న అనేక హక్కులపై ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళ దినోత్సవ స్ఫూర్తితో పోరాటాలు నిర్వహిస్తామని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత అన్నారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని ఐద్వా అధ్వర్యంలో స్థానిక మంగపతిరావు భవనంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెల నాగమణి అధ్యక్షతన జరిగిన సదస్సులో కవితా మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక మహిళల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడినట్లు ఉందని, పదేండ్ల నరేంద్ర మోడీ పాలనలో మహిళలపై దాడులు, అత్యాచారాలు రోజుకు రోజు పెరుగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో పాలకులు ఘోరంగా విఫలం అవుతున్నారని, మహిళల హక్కులకై ఎన్ని చట్టాలను తీసుకువచ్చిన పటిష్ఠంగా అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పాలకుల విధానాలను ఎండగడుతూ మహిళల హక్కుల పరిరక్షణకు రాజీలేని పోరాటాలు చేయడమే మనముందున్న తక్షణ కర్తవ్యం అని ఆ దిశగా మహిళలలో చైతన్యం, విజ్ఞానం పెంపొందించే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి అలవాల సత్యవతి, నాయకురాలు బి.లక్ష్మి, కె.సుజాత, బి.ఝాన్సీ, టి.పద్మ బి.కమల, ఎస్.విజయ, టి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం సీనియర్ నాయకులు వెంకటి మృతి

నవతెలంగాణ-గార్ల



మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన సీపీఎం సీనియర్ నాయకులు కాగితపు వెంకటి(87) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. మృతి చెందిన వెంకటి మృతదేహం పై ఆ పార్టీ మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కందునూరి శ్రీనివాస్ ఎర్ర జెండాను కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు వెంకటి మండలంలో మొదటి తరం సీపీఎం నాయకులుగా పుచ్చలపల్లి సుందరయ్య వీరాభిమానిగా ఉంటూ, మండల సీనియర్ నాయకులు ఐతపు మంగపతిరావుతో కలిసి దళితుల సమస్యలపై అనేక పోరాటాలు, ఆందోళనలో పాల్గొన్నారు. మృతుడు వెంకటి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో సీపీఎం జిల్లా, మండల నాయకులు భూక్య హరి నాయక్, ఎస్‌కె.మౌలానా, జి.వీరభద్రం,కె.మహేశ్వరావు, వి.కొండయ్య, కె.ఎల్లయ్య సీఐటీయూ నాయకులు లల్లు తదితరులు ఉన్నారు.

గుండెపోటుతో సీపీఎం నాయకుడు మృతి

మండల పరిధిలోని బుద్దారం పంచాయతీ కంసాలి తండాకు చెందిన సీపీఎం నాయకులు గుగులోత్ శ్రీనివాస్(45) శుక్రవారం తెల్లవారు జామున గుండెపోటుతో మరణించారు.ఇటీవల కాలంలో శ్రీనివాస్ అన్న రెండు నెలల క్రితమే మరణించగా ఇప్పుడు శ్రీనివాస్ మరణంతో కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరుపలువురిని కలచివేసింది. గుండెపోటుతో మరణించిన శ్రీనివాస్ మృతదేహంపై సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ భాగం లోకేశ్వరావు, నాయకులు సింగం వెంకటేశ్వర్లు, గుగులోత్ వశ్యా, దస్రు, శంకర్, రాములు, బిచ్చి, రాందాస్, రమేష్ తదితరులు నివాళులు అర్పించారు.

రెండు బైకులు ఢీకొని యువకుడు మృతి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని డివిజన్ కేంద్రానికి చెందిన బొమ్మగాని ఆదిత్య (20)అనే యువకుడు గత రాత్రి మృతి చెందాడు. ఎస్సై జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం బొమ్మగాని ఆదిత్య గురువారం రాత్రి 11 గంటల సమయంలో తన అన్న పెళ్లి ఊరేగింపు అనంతరం వెళ్లికట్టే శివారు పాలకేంద్రం వద్ద పెట్రోల్ బంకు పెట్రోల్‌కు వెళుతుండగా రాజ్యలక్ష్మి షాపింగ్ మాల్ ఎదురుగా వరంగల్ వైపు నుండి వస్తున్నటువంటి మరో టూ వీలర్ అతి వేగంగా ఢీకొట్టగా ఆదిత్యకు తీవ్ర గాయాలు కాగా ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆదిత్య తండ్రి నరసయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై జగదీష్ తెలిపారు.

13 నుండి రైళ్ల హాల్టింగ్ : ఎంపీ కవిత

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్లో ఈనెల 13 నుంచి నర్సాపూర్-నాగర్ సోల్ రైలు హాల్టింగ్‌కు రైల్వే శాఖ అనుమతి ఇచ్చినట్లు ఎంపీ మాలోత్ కవిత ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే వరంగల్ జిల్లా నెక్కొండ రైల్వేస్టేషన్లో ఈ నెల 13 నుంచి పద్మావతి ఎక్స్ప్రెస్ హాల్టింగ్‌కు రైల్వే శాఖ అనుమతి ఇచ్చినట్లు ఎంపీ మాలోత్ కవిత తెలిపారు. ఈ మేరకు తాను రైల్వే శాఖ ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ - సికింద్రాబాద్ నగ్యాతో పలుమార్లు ప్రయాణికుల వినతులను తెలియజేయగా సంబంధిత సికింద్రాబాద్ జోన్ రైల్వే ద్వారా అప్రూవల్ కావడం జరిగిందన్నారు. ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనికోరారు.

అగస్తేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

- ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్

నవతెలంగాణ-మరిపెడ



ఆగస్త్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని మహాశివరాత్రి సందర్భంగా అబ్బాయిపాలెం గుట్టపైన జరుగుతున్న జాతరను ఆయన సతీమణి డాక్టర్ ప్రమీలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధాన పూజారి ప్రసాద్ శర్మ ఆశీర్వాదాలతో ప్రత్యేక అర్చన, పూజలు చేశారు. ఈ సందర్భంగా గుడిని ఆధునీకరించాలని గ్రామస్తులు కోరగా దేవాదాయ శాఖ అధికారులతో చర్చించి గుట్ట పైకి రావడానికి రోడ్డు వేయటానికి కృషి చేస్తా అన్నారు. అనంతరం భక్తులకు పులిహోర ప్రసాదాన్ని ఆయన పంపిణీ చేశారు. మాజీ వార్డు సభ్యులు ఎస్‌కె చాందిని షరీఫ్ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండలాధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణాధ్యక్షులు తాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, గ్రామస్తులు డాక్టర్ మడిపెద్ది రమేష్, జినక వీరయ్య, జిన్న లచ్చయ్య, జినక ఉపేందర్, జినక బాబు, బోడ రాజా తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలు...

గుట్ట జాతరకు వస్తున్న భక్తులకు ఉచిత ఆరోగ్య సేవలను డాక్టర్ గుగులోతు రవి ప్రారంభించారు. సూచనలు, సలహాలు అందిస్తూ అక్కడికి వచ్చిన వారికి బీపీ, షుగర్, పరీక్షలు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. గుట్ట జాతరకు వచ్చిన ఎమ్మెల్యే ఉచిత సేవలో సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ సెంటర్ ఎంఎల్‌హెచ్‌పి తరణి, ఏఎన్ఎం స్వప్న, ఆశ కార్యకర్తలు, మాధవి, జ్యోతి, పావని, రోహేళ, తదితరులు ఉన్నారు.

భక్తులకు చలివేంద్రం ఏర్పాట్లు...

అబ్బాయిపాలెం దేవాలయానికి మహాశివరాత్రి సందర్భంగా గుట్ట జాతరకు విచ్చేయుచున్న భక్తుల దాహార్తి తీర్చేందుకు, సాయి అక్షిత ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ సిహెచ్ రాజు కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు భక్తులకు ఉచిత చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని చైర్మన్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సాయి అక్షిత ఇన్ఫ్రా డెవలపర్స్ టీం మేనేజర్స్ జి.శ్రీనివాస్, జి.లోకేష్, ఎస్.పాండురంగ, కంపెనీ సీనియర్స్ ఏజెంట్స్ సేవలందిస్తున్నారు.

కళ్యాణమండపం ఆధునీకరణ...

మండలంలోని అబ్బాయి పాలెం అగస్తేశ్వర దేవాలయం కళ్యాణ మండపాన్ని ఆధునికరించినట్లు దాత మడిపెద్ది రమేష్ తెలిపారు. శుక్రవారం అబ్బాయి పాలెం గుట్టపైన ఆధునికరించిన కళ్యాణ మండపాన్ని ఆయన పరిశీలించారు. స్వామివారి కళ్యాణ మండపం ఇరుకుగా ఉండేదని దీంతో భక్తులకు ఇబ్బంది పడుతున్నట్లు ఆయన తెలిపారు. మా సతీమణి మడిపెద్ది కనకమహాలక్ష్మి జ్ఞాపకార్థకంగా దీనిని ఆధునికరించడం జరిగిందన్నారు. అంతేగాక ఈ దేవాలయాన్ని మరింతగా అభివృద్ధి చేయడానికి తాను కృషి చేస్తానని, భక్తులు దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పూజారి ప్రసాద్ శర్మ ,మరిపెడ మాజీ సర్పంచ్ పానుగోతు రామ్ లాల్, అబ్బాయిపాలెం మాజీ సర్పంచ్ జిన్న బిక్షం, రావుల వెంకటరెడ్డి, మడి పెద్ది అప్పయ్య, మాజీ వార్డు మెంబర్ చాందిని షరీఫ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కంకర పోశారు... వదిలేశారు..!?

- గాయాల పాలవుతున్న వాహనదారులు
- మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్
- పూర్తి స్థాయిలో చేయని మరమ్మతు పనులు

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణ కేంద్రంలోని 11వ వార్డు పెద్ద చెరువు ప్రాంతంలో గత రెండు నెలల క్రితం సీసీ రోడ్లు వేసేందుకు రోడ్డు చదును చేసి కంకర పోసి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయకుండా అలాగే వదిలేశారు. కంకర పోసి వదిలేసిన రోడ్ల పై వెళ్తున్న వాహనదారులు కింద పడి గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే సీసీ రోడ్లు నిర్మాణ పనులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.పెద్ద చెరువు దగ్గర సీసీ రోడ్డు కోసం చదును చేసే క్రమంలో మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి పోయింది. దాని మరమ్మతు కోసం గుంతను తీసి పూడ్చి వేయకుండా అలాగే వదిలేశారు. మరమ్మత్తు పనులు పూర్తి స్థాయిలో చేయకపోవడంతో త్రాగునీరు లీక్ అవుతుంది. తిరిగి అవే నీరు ఇళ్లలోకి నల్లాల ద్వారా సరఫరా చేయడంతో నీరు కలుషితం అవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కలుషిత నీరు వల్ల రోగాల బారినపడే ప్రమాదం ఉందని వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. సీసీ రోడ్డు పనులు, మిషన్ భగీరథ పైప్‌లైన్ రిపేర్ కోసం గుంత తీసి రెండు నెలలు కావస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ఈ విషయమై పలుమార్లు మునిసిపల్ సిబ్బందికి, పాలకవర్గానికి తెలియజేసిన ఎలాంటి స్పందన లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మునిసిపల్ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

మహాశివరాత్రి పూజలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మర్రి నారాయణరావు శుక్రవారం కేసముద్రం మండలంలోని శివ కోటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేసముద్రం ప్రాంత ప్రజలు, రైతులు సుఖశాంతులతో జీవించాలని పరమశివున్ని వేడుకున్నట్లు నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ కమిటీ నారాయణరావుకు మేమెంటో అందించి శాలువాతో సత్కరించారు.

శివాలయం దర్శించుకున్న మహ-బాద్ ఎమ్మెల్యే

మండలంలోని కాట్రపల్లి గ్రామంలో శివలింగం ప్రతిరుపని దర్శనం చేసుకుని మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి ఎంపీటీసీ గుగులోత్ సునీత దసు రు నాయక్, ధనసరి ఎంపిటిసి బాలు నాయక్, నాయకులు బండారు దయాకర్, ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, బట్టు శ్రీనివాస్, రావుల మురళి, బండారు వెంకన్న, కదిరె సురేందర్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నర్సింహులపేట: నర్సింహులపేట మండలంలోని పలు గ్రామాల్లో శివాలయంలో శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివుడికి అభిషేకాలు చేసి శివుడిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో పూజారి నాగభూషణం శర్మ పాల్గొన్నారు.

గార్ల : మండల కేంద్రంలో శ్రీ కంఠమహేశ్వర దేవాలయంలో గౌడ సంఘం అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. ప్రతీ ఏటా శివరాత్రి పండుగ సందర్భంగా నిర్వహించే ఈ పండుగ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయమైన బోనాలతో పట్టణ పురవీధులలో మహిళలు, యువతులు, గౌడ కులస్తులు, యువకులు డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా ఆలయంకు చేరి స్వామి వారికి ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు తోడేటి శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్, తా ళ్లపల్లి.కృష్ణ గౌడ్, విజయ రాముడు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : మండలంలోని మట్టేవాడ గ్రామపంచాయతీ నేలవంచ జెండా గుట్టపై ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాల మధ్య శివరాత్రి పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల నుంచి ఆదివాసీ గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బిజ్జ బుచ్చమ్మ, పూనెం పార్వతి, ఉకే సమ్మక్క, ముత్తి రామక్క, ఆలుగొండ సుజాత,ముత్తిబుచ్చిరాములు (ధోర), ఎరుపసురేష్ (పటేల్), పునెం సూరయ్య పాల్గొన్నారు. మండల కేంద్రంలోని సనాతన శివాలయంలో మహాశివరాత్రి మహోత్సవం ఆలయ కమిటీ శాశ్వత చైర్మన్ ఏపూరి రవీందర్ రెడ్డి, సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి భాను ప్రకాష్ శాస్త్రి, సతీష్ పాండే ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, బాధ్యులు శాశ్వత కమిటీ చైర్మన్ డాక్టర్ ఏపూరి రవీందర్‌రెడ్డి, బీరం శ్రీపాల్‌రెడ్డి గాదే సాగర్, పెసర శివ పాల్గొన్నారు.

బయ్యారం : మండలంలోని కోటగడ్డ గ్రామ పంచాయతీకి చెందిన శివాలయానికి ఆవునూరి శ్రీనివాస్, భాగ్యలక్ష్మి దంపతులు కుమార్తె పుష్పలత కోరిన కోరిక నెరవేరిన సందర్భంగా శివునికి ఇత్తడి నాగ పడిగెను బహుమతిగా అందజేశారు. మండల కేంద్రంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో శివరాత్రి సందర్భంగా శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శ

కేసముద్రం రూరల్ : మండలంలోని కల్వల గ్రామంలో బీజేపీ నాయకులు ఎదునూరి మహేందర్ తండ్రి లక్ష్మయ్య కిడ్నీ వ్యాధితో మృతి చెందగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, గ్రామాధ్యక్షులు గండి శ్రీనివాస్ గౌడ్ పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన చుక్క ఎల్లయ్య (35) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మండలాధ్యక్షులు సామల నరసయ్య, మండల నాయకులు దామర కొండ ప్రవీణ్, వైస్ ఎంపీపీ మూరగుండ్ల అనంత రాములు, సీపీఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ పేదవాని రవి గౌడ్, వార్డు సభ్యులు కొంతం శ్రీనివాస్, పోడేటి దినేష్ గౌడ్, బుగ్గుల చంద్రం, వేల్పుల యాకయ్య, ముప్ప శ్రీకాంత్, గుడ్డేటి రాము, జల్లె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ మహిళా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం : ఝాన్సీ

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర ప్రభుత్వ మహిళా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడి, సాధించుకున్న హక్కులను కాపాడు కుందామని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ పిలుపు నిచ్చారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బట్టు అంజయ్య భవనంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు తిరుపతమ్మ అధ్యక్షతన జిల్లా సదస్సు నిర్వహించారు. అనంతరం బట్టు అంజయ్య భవనం నుండి మదర్ తెరిసా సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సదస్సులో ఝాన్సీ మాట్లాడుతూ బేటి పడావో బేటి బచావో అంటూ నరేంద్ర మోడీ నినదిస్తూనే ప్రతిరోజు వందలాది ఆడపిల్లల ఉసురుపోసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రేమోన్మాదంతో దాడులు నిత్యకృత్యం అయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు మంద పద్మ, సామ రజిత, రమణమ్మ, స్నేహ, బిందు, సోమక్క, యాకూబ్, ఎండి కవిత, అనిత, సునీత పాల్గొన్నారు.

మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు జెడ్పీటీసీ గుగులోత్ సుచిత్ర బాలు నాయక్ మాట్లాడారు. సమాజంలో మహిళలు నేడు అని రంగాల్లో రాణిస్తున్నారని రాబోయే కాలంలో మహిళలు ఇంకా తమ విజ్ఞానాన్ని పెంపొందించుకొని శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని కోరారు.

గార్ల : మహిళలకు అండగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రభుత్వ వైద్యులు, గిరిజన లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాలలో ఆడపడుచులు, మహిళ ఉద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధులను శుక్రవారం శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ మాట్లాడుతూ పోరాటపటిమ కలిగిన మహిళ మణులు ఎందరో ఉన్నారని వారి పోరాట స్ఫూర్తితో తమ హక్కుల పరిరక్షణ కోసం పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగావత్ రుక్మిణీ, నాయకులు ఎ.వెంకన్న, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు

నవతెలంగాణ-నెల్లికుదురు



కాంగ్రెస్ అధిష్టానం మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ పేరు ప్రకటించడంపట్ల నెల్లికుదురు మండల కాంగ్రెస్ హర్ష వ్యక్తం ప్రకటిస్తుందని మాజీ జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేదర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు రత్నపురం యాకయ్య ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరిక బలరాం నాయక్ గతంలో ఎంపీగా ఉండి మాజీ కేంద్రమంత్రిగా పనిచేసిన అనుభవం ఎంతో ఉందన్నారు. అలాంటి గొప్ప వ్యక్తికి కాంగ్రెస్ అధిష్టానం మళ్ళీ ఎంపీగా అవకాశం కల్పించడం పట్ల కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆనందం నింపిందన్నారు. ఈ సందర్భంగా ఆయన గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కంకణ బద్దులై ఉండి గెలుపుకు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్, కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సల్లు పూర్ణచందర్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు జేల్లా యాకయ్య, నాయకులు గడ్డం అరుణ్ కుమార్, వరిపల్లి ఉప్పలయ్య, షేరు వెంకటమల్లు, పోతరాజు శ్రీనివాస్, అజ్జు, డాక్టర్ వెంకటేశ్వర్లు, కొమరవెల్లి నరసయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోని...

అగస్తేశ్వర స్వామి దేవాలయం

- కోట్ల రూపాయల విలువచేసే భూమి ఉన్న అభివృద్ధి శూన్యం

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో శ్రీ ఆగస్తేశ్వర స్వామి దేవాలయంపై పాలకులు సవతి తల్లి ప్రేమ చూపుతున్నారు. గత వందల సంవత్సరాల నుండి ఎలాంటి అభివృద్ధి నోచుకోలేక పోతుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్రేతా యుగంలో ఏర్పడిన ఆగస్తేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి అడుగంటి పోతుందని గ్రామస్తుల ఆరోపణ, దాతలసహకారం లేకుంటే ఆదేవాలయం నేటి పోటీ ప్రపంచంలో అడ్రస్ గల్లంతయిందని, మరిపెడ(బంగ్లా)-మహబూబాబాద్ 365 జాతీయ రహదారి పక్కన ఇరువైపుల ఈదేవాలయంపేరుతో కోట్ల రూపాయలకు విలువ చేసే సుమారు 42ఎకరాల భూమి ఉండేదని.కానీ ఈరోజు ఆ భూమి అన్యాక్రాంతానికి గురైనట్లు గ్రామస్తుల ద్వారా తెలుస్తుంది. ఈ భూమిని ప్రభుత్వ అధికారులు దేవాదాయ శాఖ ఎలాంటి అభివృద్ధి చేనేయకుండా తన గుప్పిట్లో ఉంచుకొని ఈ దేవాలయ అభివృద్ధి పట్ల నిర్లక్ష్యానికి గురి చేసిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ దేవాలయ అభివృద్ధే లక్ష్యంమని హిందూ జపంతో ముసలి కన్నీరు కారుస్తున్న మోడీ ప్రభుత్వానికి పాలకుల చేతకానితనంతో దేవదాయ భూమి దర్జాగా కబ్జాదారి చేతుల్లోకి వెళ్లిపోతుంది క్రమేపి ఆ భూమి ఇవాళ ఎన్ని ఎకరాలు ఉందో అధికారులు లెక్కలు తేల్చలేకపోతున్నార గ్రామస్తులు విమర్శిస్తున్నారు. వ్యవసాయ భూమిని బొందల గడ్డలాగా మార్చరు. వ్యవసాయ సేద్యానికి ఉపయోగానికి రాకుండా కొంతమంది వ్యక్తులు ఆ వ్యవసాయ భూమిలో మట్టితోవకాలను చేపట్టి భూమిని అన్యాక్రాంతానికి గురి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేగాక అదే భూములు చెక్ డాం నిర్మించి ఆ భూమికి విలువ లేకుండా చేశారని పలువురు ఆరోపిస్తున్నారు.ఈ జరిగిన సంఘటనపై గ్రామస్తులు ఎప్పటికప్పటికీ దేవదాయ శాఖ అధికారులకు తెలిపిన అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. వ్యవసాయ భూమి కౌలుకు ఇస్తున్న ఆకౌలు ఎవరికి చేరుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది.ఇదిలా ఉండగా ఈ దేవాలయానికి ప్రధాన పూజారిగా పనిచేస్తున్న అర్చకునికి అగస్తేశ్వర స్వామి దేవాలయం పేరుతో కోట్ల రూపాయలకు చేసి వ్యవసాయ భూములు ఉన్నాయని పూజారికి ధూప దీప నైవేద్యం పథకం వర్తింప చేయకుండా దేవదాయ శాఖ అధికారులు మొండి చేయి చూపారని గ్రామస్తులు తెలిపారు. భక్తులు ఇచ్చిన సహాయంతో ఆలయ పూజారి జీవనం కొనసాగుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈవ్యవసాయ భూమిని మార్కెటింగ్ చేసి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రజలకు అనుకూలంగా వసతులను కల్పిస్తాం

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా మౌలిక వసతులను గుర్తించి పరిష్కార మార్గంగా ముందుకు సాగుతామని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రామలింగేశ్వర స్వామి ఆలయంలో జిల్లా నాయకులు నాయన సత్యపాల్ రెడ్డి,మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్‌తో కలిసి ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో కోరగుట్టపైశ్రీ సీతారామ చంద్రస్వామి ప్రతిష్టింప జేసిన రామలింగేశ్వరుని ఆలయ అభివృద్ధి కోసంతన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి గుట్టపై కోనేరును సందర్శించి ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఈ గుట్ట అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామాన్ని గతంలో తాను సందర్శించినప్పుడు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తానని పునరుద్ఘాటించారు. అన్నదానం నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీనీ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్, మాజీ సర్పంచ్ దోనికెన జ్యోతి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గంజి గోవర్ధన్,జిల్లా నేతలు కాసం లక్ష్మారెడ్డి, గుగులోతు బాలాజీ నాయక్, పట్నం శెట్టి నాగరాజు, జీలకర యాలాద్రి, గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లి నరసయ్య, మద్దెల సమ్మయ్య, ఆవుల వెంకన్న, ఆలయ అర్చకులు కపిలవాయి కృష్ణమూర్తి, రాంబాబు, రామలింగేశ్వర స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి నెల్లికుదురు మధ్యలో ఉన్న ఆకేరు వాగులో చేపల వేటకు వెళ్లి విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందినట్లు నెల్లికుదురు ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ తెలిపారు. శుక్రవారం మృతి చెందిన గుగులోతు రవి భార్య సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి తొర్రూరు సిఐ టి.సంజీవ్, ఎస్సై క్రాంతి కిరణ్‌లు పరిశీలించారు.వారు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రత్తిరామ్ తండా గ్రామానికి చెందిన గుగులోతు రవి (45)తనస్నేహితులైన జామతండాకు చెందిన గుగులోతు నరేష్, రవిలు చేపల వేటకు తీసుకువెళ్లి అక్రమంగా విద్యుత్ వైర్లు ఏర్పాటు చేసుకుని చేపలు పడుతున్న క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించే క్రమంలోనే మృతి చెందినట్లు తెలిపారు. తన భర్త మృతికి కారణమైన నరేష్, రవిలపై చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. మృతుడికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

ఉమా రామలింగేశ్వర స్వామి ఎమ్మెల్యే పూజలు

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలోని ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం మహాశివరాత్రి పర్వదిన వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయంలో ఉత్సవాలుఅర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. మండలంలోని భక్తులు ఉపవాసాలు ఉంటూ భక్తి శ్రద్ధలతో ఉదయం నుండి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాట్లాడుతూ మండలంలోని ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని పరమశివుని అనుగ్రహం అందరిపై ఉండాలని కోరుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కురెళ్ళి సతీష్, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ బైరు అశోక్ గౌడ్, గ్రామాధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిన్నాల కటయ్య, కొట్టం మహేందర్, తమ్మడపల్లి కుమార్, దేవులపల్లి వెంకన్న, వల్లముల మురళి, మామిడి జనార్ధన్, కొట్టం చరణ్ పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన

బయ్యారం : మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో రామాలయం గుడి ఎదురుగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్ఠకు శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దళితుల హక్కుల కోసం పోరాడిన మహానుభావుడన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ల పిరయ్య, బిరు మహేందర్, గంట శ్రీనివాస్, సంగెపొంగు శ్రీను, తుడుం రాజేష్, సోమ వరపు రవి, కేదాస్ గిరి తదితరులు పాల్గొన్నారు.

సందర్శకులతో కలకలాడిన ఆలయాలు

- రామప్ప, ములుగు శివాలయాల్లో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ- ములుగు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఉదయం నుండి అన్ని ఆలయాల్లో సందర్శకులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పాలంపేటలోని రామప్ప దేవాలయంలో శుక్రవారం తెల్లవారుజాము నుంచి సందర్శకులు బారులు తీరి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా ములుగు జిల్లా కేంద్రంలోని శివాలయంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీలు చేపట్టిన ప్రత్యేక ఏర్పాట్ల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి ఆలయాలన్నీ సందర్శకలతో కిక్కిరిసిపోయాయి. శుక్రవారం సాయంత్రం శివపార్వతుల కల్యాణం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు 'జయపాల్ రెడ్డి' సత్కారం



నవతెలంగాణ- ములుగు

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జైపాల్ రెడ్డి శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలు గౌరవించబడినప్పుడే పురుషులకు గుర్తింపు లభిస్తుందని అన్నారు. అలాంటి మహిళలకు రాజకీయంగా ఆర్థికంగా సమాజంలో గుర్తింపునిఇచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు.

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారం
- కాళేశ్వరంపై నిర్ణయం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని,అలాగే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కమిటీ నివేదిక, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన నిపుణుల సూచనల ప్రకారం కాళేశ్వరంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. శుక్రవారం మంథని, మల్హర్ మండలాల్లో పర్యటించిన మంత్రి పలుకార్య క్రమాల్లో పాల్గొన్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా బిక్షేశ్వరాలయం, మండలంలోని నాగులమ్మ అటవీప్రాంతంలో మానేరు పక్కన పురాతన ఆలయాలైన నైనగుళ్ళను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో వర్షాలు తక్కువ కురియడంతో ప్రజలకు కొంత ఇబ్బందులు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడ తాగునీటి సమస్యలు రాకుండా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. కాళేశ్వరంపై ప్రభుత్వం స్పష్టతతో ఉందన్నారు. నిపుణుల నివేదికల మేరకు నిర్ణయం ఉంటుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, భారీనీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇదివరకే స్పష్టం చేశారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాంకేతిక నిపుణుల సలహాలను తీసుకోకపోవడం వల్ల రూ.లక్ష కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్టు ఈ దుస్థితికి చేరిందన్నారు. పురాతనమైన గుళ్ళ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలోని మహిళల ఉపాధి, సాధికారతకు సంబంధించిన రెండు మూడు రోజుల్లో శుభవార్త వెల్లడించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, సందర్శకులు పాల్గొన్నారు.

మహిళలకు తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ సత్కారం



నవతెలంగాణ -ములుగు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో గ్రామ పంచాయతీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికురాలు దాసరి నర్సమ్మ, వీధి వ్యాపారం చేసే నీలం సాంబక్క అనే వికలాంగ మహిళకు, టైలరింగ్, కూరగాయల వ్యాపారం చేసే షేక్ నజీరాను ఘనంగా సన్మానించారు. స్త్రీ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలని అన్నారు. మహిళా సాధికారిత సాధించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అసోసియేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ మడుగురి నాగేశ్వర రావు, టిఈఏ జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బాబురావు పాల్గొన్నారు

రామప్పలో మినరల్ వాటర్ పంపిణీ

నవతెలంగాణ - ములుగు

ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామప్పలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా గంగిశెట్టి సరస్వతి జ్ఞాపకార్థం గంగిశెట్టి సత్యనారాయణ ఐరన్ సిమెంట్ మర్చంట్ సహకారంతో గత తొమ్మిది సంవత్సరాల నుండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవలందిస్తున్నారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఉచితంగా మినరల్ వాటర్ పంపిణీ చేశారు. వెంకటాపురం ఎస్ఐ చల్ల రాజు, రామప్ప ఆలయ ఈవో శ్రీనివాస్ హాజరై పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం చేపడుతున్న లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. అలాగే అంకన్న గూడెం బాల కుమారస్వామి జాతరలో కూడా ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం డీఎంహెచ్ఓ అప్పయ్య హాజరై ప్రారంభించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ పూజారి రఘు, సెక్రటరీ చుంచు రమేష్, పిజెడ్సి సానికొమ్ము రవీందర్ రెడ్డి, లయన్ ముక్కు సుబ్బారెడ్డి, మార్క సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధిలోని పాత్రపురం పంచాయితీ ఎస్టీ కాలనిలో రూ.15 లక్షల నిధులతో చేపట్టిన సిమెంట్ రోడ్డు పనులను వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొగ్గుల కృష్ణ అర్జునరావు. ఉప సర్పంచ్ మల్లికార్జున్‌రావు, వార్డ్ మెంబర్స్ దూడ సురేష్ రెడ్డి, స్వప్న, పుష్ప, గ్రామ పెద్దలు బొగ్గుల బిక్షపతి, నల్లబోయిన నాగరాజ్, బొగ్గుల సత్యం, పాయల శ్రీను, కారం రాంబాబు, ఎడ్ల భాస్కర్, కొండపర్తి రాజు, గంగిన బోయిన చిరంజీవి, మాటూరు కిషోర్, కొప్పుల వెంకటేశ్వర్లు. పోరిశెట్టి రాజు, బట్ట జగ్గులు, గంగినిపోయిన వెంకటేష్ పాల్గొన్నారు.

'గృహ జ్యోతి'తో మధ్యతరగతి ప్రజల్లో ఆనందం

టీపీసీసీ మాజీకార్యదర్శి పైడాకుల కష్ణమూర్తి

నవతెలంగాణ-గోవిందరావుపేట

కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న గహజ్యోతి పథకము ద్వారా మధ్యతరగతి ప్రజల్లో ఆనందం వెల్లివిరిస్తోందని టీపీసీసీ మాజీ కార్యదర్శి పైడాకుల కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం మండలంలోని చల్వాయి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్తు పథకం పట్ల అవగాహన కల్పించి జీరో బిల్లులు తీశారు. కృష్ణమూర్తి పాల్గొని మాట్లాడుతూ ఉచిత విద్యుత్ పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచితంగా అందజేస్తారని అన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్లను కూడా ప్రారంభిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్, జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్, మాజీ సర్పంచ్ మేకల సుదర్శన్, దేవరపల్లి మల్లారెడ్డి, నరాల సమ్మిరెడ్డి, కందాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

బోర్ణపల్లి గట్టు మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

నవతెలంగాణ-టేకుమట్ల

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని బోర్నపల్లి గ్రామంలోని గుట్టపై ఉన్న గట్టు మల్లికార్జున స్వామి సన్నిధిలో భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణరావు, గణపురం జెడ్పీటీసీ గండ్ర పద్మ గుట్టపై పట్నాలు, బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మండలంలోని వెలిశాల, రాఘవ రెడ్డి పేట శివాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే మండలంలోని శివ, శైవ క్షేత్రాల్లో, రామాలయంలో, ఆంజనేయ స్వామి దేవాలయాలు ప్రజల రద్దీతో కిక్కిరిసాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాదర్ల అశోక్,జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి , వైనాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, చిట్యాల ఉమ్మడి మండల వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పెరుమాళ్ళ క్రాంతి గౌడ్, మండల నాయకులు తోట గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



మహిళా సమాన హక్కుల కోసం ఉద్యమించాలి : ఐద్వా



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మహిళా సమాన హక్కులకై లోకం యువత ఉద్యమించాలని ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వంగాల లక్ష్మి సంగం ప్రీతి లు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీ లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బూర్జువా భూస్వామ్య పార్టీలు ఒక వేడుక నిర్వహిస్తున్నాయని అదే మహిళా సాధికారతగా చెప్పుకోవడం జరుగుతుందన్నారు. మహిళా సాధికారత అంటే మహిళలు సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాల్లో తమ పాత్ర నిర్వహించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. 1910 లో కొల్లంతాయ్ జర్మనీ ప్రఖ్యాత నాయకులు క్లారా జట్కిన్ మహిళలకు 8 గంటల పని దినం కావాలని సమాన పనికి సమాన వేతనాలు కావాలని ఓటు హక్కు కావాలని అనేక ఉద్యమాలు నిర్మించారని అన్నారు. మిషన్ కుట్టే కార్మికులు తమ హక్కుల కోసం 30వేల మంది అమెరికా వీధుల్లో ప్రదర్శనలు కొనసాగిస్తే 157 మంది యువతులను జారు ప్రభుత్వము కాల్చి చంపిందన్నారు. అయినా ప్రభుత్వం మెడలు వంచి మహిళలు తమ హక్కులను సాధించుకున్నారని నాటి నుండే 8 గంటల పని దినం హక్కులు సాధించుకున్నారన్నారు. నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మహిళలపై అణచివేతను తీవ్రతరం చేసిందని మణిపూర్ లో యువతులను నడిరోడ్డుపై వివస్త్రాలను చేసి పాలు చేసిన దేశ ప్రధాని మోడీ నిత్యం బేటి బచావో నినాదాలు చేస్తూ. మహిళలకు రక్షణ కల్పించలేదన్నారు ఉత్తర ప్రదేశ్ వంటి బీజేపీతో రాష్ట్రాల్లో మహిళలపై ఆకత్యాలు నిత్య కత్యం అయ్యాయన్నారు. దేశ వ్యాప్తంగా మహిళలపె గృహహింస 2014 తర్వాత తీవ్రంగా పెరిగిందని అన్నారు. నేషనల్ క్రైమ్ బ్యూరో ప్రకారం మహిళలపై అఘాయిత్యాలు గృహహింస 4లక్షల28వేల278 అత్యాచారాలు 31516, బాలికల కిడ్నాప్‌లు 1,62వేల449 కిపెరిగాయని ఎన్సిఆర్బి తేల్చి చెప్పిందన్నారు. ఈ అఘాయిత్యాలపై ప్రధాని మోదీ ఎందుకు పెదవి విప్పట్లేదని ప్రశ్నించారు. శ్రామిక మహిళలను కార్మిక రికార్డుల్లో నుంచి రెండు కోట్ల మందిని తొలగించడం దుర్మార్గమైన చర్య అన్నారు. శ్రామిక మహిళలందరికీ సమాన వేతనాలు ఇవ్వాలని చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలన్నారు. మహిళలకు రక్షణ కల్పించలేని చేతగాని బీజేపీ ప్రభుత్వానికి వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం సభ్యులు ఉషారాణి, కవిత, రజిత, రజిత, స్వాతి లతోపాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోచమ్మ గుడికి భూమి పూజ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని మాధవరావుపల్లి కాలనీలో శుక్రవారం పోచమ్మ గుడి నిర్మాణానికి ఆ కాలనీవాసులు భూమి పూజ చేశారు. సింగరేణి వెయ్యి కోటర్స్ సమీపంగా ఉన్న మాధవపల్లి కాలనీ నూతనంగా నిర్మించారు. మాధవరావుపల్లి కాలనీలో గుడి నిర్మాణం చేసేందుకు నార్లపురం శ్రీనివాస్, జిట్టబోయిన సదయ్య, చిత్తారి అశోక్ ఆధ్వర్యంలో గుడి నిర్మాణానికి భూమి పూజ చేశారు.

మహిళా కానిస్టేబుల్స్‌కు సన్మానం



నవతెలంగాణ-టేకుమట్ల

మండల కేంద్రంలోని పోలిస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్స్ స్వప్న, స్రవంతి,రంజిత, దీప్తిలను మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై గట్ల సుధాకర్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు అమరేందర్‌రెడ్డి, ఇంతియాజ్, కానిస్టేబుల్ మధుకర్, పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు పేరిట కరపత్రాల కలకలం

నవతెలంగాణ-వాజేడు

ములుగు జిల్లా వాజేడు మండలం మురుమూరు కాలనీ, ప్రగళ్ళపల్లి గ్రామాల సరిహద్దు రహదారిపై సీపీఐ మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పేరుతో కరపత్రాలు వెలిశాయి. 114 వార్షికోత్సవాన్ని ఉత్సవంతో జరుపుకుందాం, మణిపూర్ కుకి ఆదివాసి తెగల మహిళపై జరిగిన అమానవీయ అత్యాచారాలకు వ్యతిరేకంగా, బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజంకు కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలను నిర్మిద్దాం అంటూ కరపత్రాల్లో పొందుపరిచారు. విషయం తెలుసుకున్న వెంకటాపురం సీఐ బండారి కుమార్ నేతత్వంలో బాంబ్స్ స్క్వాడ్‌ని రప్పించి, పరిశీలించి ఎలాంటి బాంబులు లేవని నిర్ధారించి కరపత్రాలను స్వాధీనపరుచుకున్నారు.

కలెక్టరేట్ భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- మంత్రి డాక్టర్ దనసరి సీతక్క





నవతెలంగాణ- ములుగు

గట్టమ్మ సమీపంలో నిర్మిస్తున్న నూతన కలెక్టర్ సముదాయ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి డాక్టర్ దనసరి సీతక్క అన్నారు. శుక్రవారం సంబంధిత పనులను పరిశీలించి ఈ ఏడాది లోపు పూర్తి చేసి ప్రారభించుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధిత కాంట్రాక్టర్ పనులు గడువు లోపు పూర్తి చేసే విధంగా చూడాలని ఆదేశించారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

ములుగు మండలంలోని అంకన్నగూడెంలో బాల కుమారస్వామి జాతర సందర్భంగా శుక్రవారం బాల కుమారస్వామి ఆలయంలో మంత్రి డాక్టర్ సీతక్క ప్రత్యేక పూజలు చేశారు. మన సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. రూ.34 కోట్లతో జంగాలపల్లి నుండి అంకన్నగూడెం వరకు డబుల్ రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తాని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. మంత్రి హెూదాలో మొదటిసారిగా అంకన్న గూడెం గ్రామానికి వచ్చిన మంత్రి సీతక్కను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, బాల కుమార్‌స్వామి, జాతర నిర్వాహకులు డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల కుమారస్వామి జాతర పూజారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గణపేశ్వరాలయ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని గణపేశ్వరాలయ అభివృద్ధికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం మహాశివరాత్రి పురస్కరించుకొని గణపేశ్వరాలయం, రెడ్డిగుడి, మైలారం గ్రామంలోని మల్లన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ముందుగా శివపార్వతుల కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో చేపట్టిన మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా చేపట్టడం అభినందనీయమన్నారు. ఆలయ పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి అంచలంచలుగా గణపేశ్వరాయాన్ని గ్రామస్తులు, దాతల సహకారంతో అభివృద్ధి చేసిన పరిరక్షణ కమిటీని అభినందించారు. గణపేశ్వరాలయ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. జెడ్పీటీసీ గండ్ర పద్మ సత్యనారాయణరావు, వైస్ ఎంపీపీ అశోక్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, కో ఆప్షన్ సభ్యుడు చోటేమియా, నాయకులు దూడపాక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గణపురం మండలం బుద్దారం గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని సహిత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన పార్వతీ - పరమేశ్వరుల కళ్యాణ మహెూత్సవంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఆయన సతీమణి, జెడ్పీటీసీ గండ్ర పద్మ దంపతులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శేషం శేషాచార్యులు ఆధ్వర్యంలో కళ్యాణ వేడుక కనులపండువగా జరిగింది. వైస్ ఎంపీపీ అశోక్, మాజీ సర్పంచ్ గండ్ర ఆగం రావు, కో ఆప్షన్ సభ్యుడు చోటేమియా, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

- సందర్శకులతో కిక్కిరిసన మల్లన్న గుట్ట, నైనగుళ్లు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని మండలంలోని నాచారం గ్రామ పరిధి అటవీ గుట్టల్లో వెలిసిన శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయంలో, కొయ్యుర్ గ్రామపరిధి పీవీనగర్ అడవుల్లో పురాతన మహాలింగేశ్వర స్వామి ఆలయంలో, పెద్దతూండ్ల గ్రామంలోని శ్రీహనుమాత్ సహిత శ్రీమద్రాజేశ్వరి పంచాయతన ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. కళ్యాణోత్సవం తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో సందర్శకులు పోటెత్తారు. వేద పండితులు శివపార్వతుల కళ్యాణమహెూత్సవం అంగరంవైభవంగా నిర్వహించారు. మల్లన్నగుట్టలో 9, 10న ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు చేవూరి రాజేందర్ తెలిపారు. శ్రీహనుమాత్ సహిత శ్రీమద్రాజరాజేశ్వరి పంచాయాతన మందిరంలో శివ కల్యాణం శోభాయాత్ర ఉంటుందని పేర్కొన్నారు.

గణపురం : గణపురం మండలంలోని పలు దేవాలయాల్లో శుక్రవారం మహాశివరాత్రి పురస్కరించుకొని దేవాలయాలు సందర్శకులతో మార్మోగాయి. మండల కేంద్రంలోని గణపేశ్వరాలయం, రెడ్డి గుడి. బుద్ధారం లోని శ్రీ పర్వత వర్ధిని చెల్పూర్‌లోని దేవాలయాల్లో శివపార్వతుల కళ్యాణ మహెూత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

మంగపేట : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని శివాలయాలు ప్రజల రద్దీతో పోటెత్తాయి. మండల కేంద్రంలోని శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి దేవస్థానంలో శివపార్వతుల కళ్యాణ వేడుకలను తిలకించేందుకు మండలంలోని పలు గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ కోలగట్ల నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శివపార్వతుల కళ్యాణానికి తరలి వచ్చే వారికి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ పలు ఏర్పాట్లను చేసింది.

గోవిందరావుపేట : మహాశివరాత్రి సందర్భంగా మండల వ్యాప్తంగా శుక్రవారం శివాలయాల్లో శివనామ స్మరణ మారు మోగింది. మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ రాజకీయ నాయకులు సామాజికవేత్తలు పలు బ్యానర్లను కట్టారు. శివాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని జాగారాలు కొనసాగుతాయని అర్చక స్వాములు తెలిపారు. పలు దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు శివపార్వతుల కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు కూడా అందించారు.

చట్ట సభల్లో మహిళా బిల్లు ప్రవేశ పెట్టాలి


- ఐద్వా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-వాజేడు

చట్ట సభల్లో మహిళా బిల్లు ప్రవేశపెట్టి మహిళా సాధికారతకు పాటుపడాలని ఐద్వా ములుగు జిల్లా అధ్యక్షురాలు బచ్చల సౌమ్య అన్నారు. శుక్రవారం ప్రపంచం మహిళా దినోత్సవ వేడుకలు వాజేడు మండలం గుడిసెల కేంద్రంలో ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్మిక మహిళలు తమ హక్కుల సాధనకోసం ప్రపంచం వ్యాప్తంగా జరిగిన అనేక పోరాటాల ఫలితంగా నేడు మార్చి8 ని ప్రపంచం మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. నేడు అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా నేటికీ మహిళలు, చిన్నపిల్లలపై లైంగిక అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయే తప్ప ప్రభుత్వాలు అరికట్టలేకపోతున్నాయని అన్నారు. ప్రభుత్వాలు, దానికి కారణం ప్రభుత్వాలు మహిళల పట్ల చూపించే వివక్ష కారణం, చట్టాలు ఎన్ని తెచ్చిన వాటి అమలుకు మాత్రం నోచుకోవటం లేదన్నారు. నేటి ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాలలో ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు మేకపోతు గాంబీర్యం ప్రదర్శిస్తున్నాయన్నారు. తప్ప మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలుకు మాత్రం ముందుకు రావడం లేదని ఆరోపించారు. ఆధునిక దేశంలో మహిళలకు రక్షణకు ప్రత్యేక చట్టాలు, మహిళా రిజర్వేషన్ల బిల్లు తీసుకొచ్చి వాటి అమలుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్సం నాగలక్ష్మి, హైమవతి, యశోద, నవీన, శాంత, అనూష, ప్రమీల, శారద, తిరుపతమ్మ రామలక్ష్మితోపాటు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్ పట్ల అవగాహన



నవతెలంగాణ- ములుగు

మహా శివ రాత్రి సందర్భంగా రామప్పలో ములుగు జిల్లా ఆరోగ్య సంస్థ, కలెక్టరేట్ వారి సహకారంతో ములుగు ఐసీటీసీ కౌన్సిలర్ జె కుమార్ సింగ్, మారి సంస్థ పీఎం సదానందం, వైఆర్జి కేర్ సంస్థ లింక్ వర్కర్స్ తొప్పట్ల కిషన్, బి రాము,కవిత స్వప్న లు శుక్రవారం జాతరలో కళాజాతర కళాకారులు కళల రూపంలో కర పత్రాలు పంచుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధులపై అవహహన కల్గించారు.ఈ కార్యక్రమంలో స్వప్న వెంకటేష్, సంజీవ, భద్రయ్య, రమ లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మావోయిస్టులు తలదాచుకునే ప్రమాదం ఉంది : ఎస్పీ

నవతెలంగాణ-వెంకటాపురం

మిర్చి పంటల్లో పని చేయడానికి ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా రాష్ట్రం నుంచి వలస కూలీలు వస్తుంటారని, వారితో పాటు మావోయిస్టులు, సానుభూతిపరులు తల దాచుకునే ప్రమాదం పొంచివుందని .రైతుల పంట పొలంలో పనులకు వచ్చే వారి ఆధార్ కార్డు,వివరాలు స్థానిక పోలీస్టేషన్ లో నమోదు చేసుకోవాలని ఎస్పై ఆర్ అశోక్ రైతులకు సూచించారు. శుక్రవారం గోదావరి పరివాహక ప్రాంతాల్లో మిర్చి పంటల వద్దకు వచ్చే వలసకూలీల వివరాలు సేకరించారు. మావోయిస్టులు, సానుభూతిపరులు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో విధ్వంసం సృష్టించే అవకాశం ఉందన్నారు. రైతులు పోలీసులకు సహకరించాలని కోరారు. కూలిలో ఎవరైనా అనుమానితులుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. నిషేధిత మావోయిస్టు పార్టీకి సంబంధించిన వారికి ఎవరైనా సహకారం అందిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు సంచరించినట్లయితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. వారిపై భౌతిక దాడులకు పాల్పడకుండా సమాచారం అందిస్తే విచారించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. 18 సంవత్సరాలు నిండని వారిని ఎవరైనా మిర్చి కోత నిమిత్తం కూలీలుగా ఉపయోగించుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 18 సంవత్సరాల నిండని వారికి ద్విచక్ర వాహనాలను ఇవ్వకూడదని అన్నారు. ఒకవేళ వారికి వాహనాలు ఇస్తే వాహనం నడిపిన వారితో పాటు వారి తల్లిదండ్రుల పై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. మండలంలో ఎక్కడైనా గుడుంబా అమ్మకం గానీ తయారీ గానీ జరిగితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

'ప్రజలందరు సుభిక్షంగా ఉండాలి'

నవతెలంగాణ - ములుగు

బాల కుమారస్వామి ఆశీస్సులతో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ములుగు మం డలం అంకన్నగూడెం గ్రామంలోని బాల కుమారస్వామి ఉత్స వాలు శుక్రవారం మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా పాల్గొ న్నారు.

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నుంచి వావిలాల స్వామి శాశ్వత బహిష్కరణ

మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇన్‌చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ

నవతెలంగాణ- ములుగు

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నుంచి వావిలాల స్వామిని శాశ్వత బహిష్కరణ చేస్తున్నట్లు మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇన్‌చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశ:లో జిల్లా అధ్యక్షులు మడిపల్లి శాంబాబు మాదిగ అధ్యక్షత వహించగా పీరయ్య మాదిగ హాజరై మాట్లాడారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో అలుపెరగని పోరాటాలు చేస్తూ సమాజంలో సమానత్వానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ములుగు జిల్లా ఏటూర్‌నాగారం గ్రామానికి చెందిన వావిలాల స్వామి సొంత నిర్ణయాలు తీసుకుంటూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పిలను అవమానిస్తున్నారనన్నారు. పలుమార్లు హెచ్చరించినా మార్పు రానందున ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నుండి శాశ్వతంగా బహిష్కరణ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జాతీయ సీనియర్ నాయకులు,చతిస్గడ్ రాష్ట్ర ఇంచార్జి ఇరుగు పైడి మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు మరాటి రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రశాంత్ మాదిగ, గోవిందరావుపేట మండల అధ్యక్షులు తోకల రాంబాబు మాదిగ, మండల నాయకులు ఎనగందుల మొగిలి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి : మాదిగ జేఏసీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మహిళలు ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని రంగాల్లో పోటీ తత్వాన్ని ఎదుర్కొని ముందుండాలని మాదిగ జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి అన్నారు. శుక్రవారం మండలంలోని పసర దళితవాడలో 111వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అంబాల మురళి హాజరై మాట్లాడుతూ సమాజంలో లింగ వివక్షత కొనసాగుతుందని, మహిళ లు వివక్షత కు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుజరాత్ , మణిపూర్, ఉత్తర్ ప్రదేశ్ ఇంకా అనేక రాష్ట్రాల్లో మహిళ పై హత్య, హత్యాచారాల వంటి దాడులు జరిగినప్పటికి పాలకులు స్పందించకపోవడం శోచనీయం అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగినా మహిళల పక్షాన నిలబడి మాదిగ జేఏసీ పోరాడుతుందని అన్నారు. మహిళలు చైతన్యం కావాలని పురుషులతో సమాన పని చేస్తున్న మహిళలకు సమాన వేతనం హక్కులు కావాలన్నారు. సమాజంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యం ,భద్రత,భరోసా కలిగి ఉన్నపుడే మహిళలు స్వేచ్ఛ గా జీవిస్తారని అన్నారు. మహిళలందరు ఐకమత్యంతో హక్కులను పోరాడి సాధించుకోవాలని ఆయన కోరారు.

పది పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు



మండలంలో పరీక్ష రాయనున్న 230 విద్యార్థులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

పదో వతరగతి పరీక్షలు ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు జరగనున్నాయి.ఈ నేపథ్యంలో ఎలాంటి లోపాలను తావులేకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు విద్యాశాఖ యంత్రాగం ఏర్పాట్లు చేస్తోంది. పరీక్షల నిర్వహణ కోసం ఉన్నతాధికారులు మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాట్లు చేశారు.ఈసారి పరీక్ష కేంద్రాలకు సంబంధించి చిప్ సూపర్డెంట్ డిపార్ట్ వేంట్ ఆపిసర్లుగా సీనియర్ ప్రదనోపాధ్యాయులను మాత్రమే కేటాయించనున్నారు. పరీక్ష నిర్వహణలో లోటుపాట్లు తలెత్తకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరికి శిక్షణ తరగతులు సైతం నిర్వహించారు. సెల్ ఫోన్ నిషేధం, ఎలక్ట్రానిక్ వస్తువులను ఎట్టి పరిష్టితుల్లో అనుసరించ వద్దని శిక్షణలో వివరించినట్లుగా సమాచారం. మౌలిక సదుపాయాల కల్పనకు సైతం ఏర్పాట్లు చేస్తున్నారు.

మాస్ కాపీయింగ్ నిరోధానికి ఏర్పాట్లు

పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా గట్టి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం పరీక్ష కేంద్రం వద్ద పర్యవేక్షణతోపాటు,సిసి కెమెరాల వినియోగం, ప్రశ్న పత్రాలు సెంటర్ కు వచ్చిన తరువాత ఎట్టి పరిస్థితుల్లో సెల్ ఫోన్ వినియోగించకుండా చూడడం లాంటి చర్యలు, పరీక్ష కేంద్రం ఆవరణలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. బయటి వ్యక్తులు లోపలికి అనుమతించబోరు.

పరీక్ష రాయనున్న 230 మంది విద్యార్థులు

మండలంలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షకు సంబంధించి 230 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. ఇందులో బాలురు 114 బాలికలు 116..ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు కొనసాగుతాయి. ఈసారి నూతనంగా సైన్స్ సబ్జెక్టు సంబంధించి బయోలాజికల్ సైన్స్, ఫిజికల్ సైన్స్ పరీక్షలు వేరువేరు రోజుల్లో నిర్వహించనున్నారు.ఈ పరీక్ష ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు కొనసాగుతుంది.హిందీ పరీక్ష మాత్రం మధ్యాహ్నం 12.50 గంటల వరకు జరగనుంది. అర గంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుంది.ప్రశ్న పత్రాలు రెండు రోజుల క్రితమే జిల్లాకు చేరుకున్నట్టుగా తెలుస్తోంది.

రామప్ప దేవాలయంను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సందర్శన

నవతెలంగాణ - ములుగు

పాలంపేట గ్రామంలోని ప్రపంచ వార సత్వ సంపదగా గుర్తింపు పొందిన కాకతీయుల కట్టడం రామప్ప దేవాలయాన్ని శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఆలయ అర్చకులు కేంద్రమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. అనంతరం పాలంపేట లో ప్రసాద్ పథకంలో మంజూరు చేసిన తీర్థయాత్ర, వారసత్వ అభివృద్ధి రుద్రేశ్వర దేవాలయం(రామప్ప) వద్ద మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్ వ్యయం రూ. 6199.65 లక్షలు, భూమి వివరాలు సైట్ ఏ - 10.00 (10 ఎకరాలు)లో అభివృద్ధి పనులు వివరణ



కేంద్రం జీప్లస్1 గ్లాస్ వర్క్‌తో కూడిన ఫుడ్ కోర్ట్ అలంకారాలతో కూడిన సావనీర్ స్టాల్స్ (9 స్టాల్స్) టాయిలెట్ బ్లాక్ - 2, సెక్యూరిటీ క్యాబిన్ - 2, కాంపౌండ్ వాల్, అలంకార గేట్లు పరికరాలతో ఫౌంటెన్ నిర్మాణం అలంకారంతో వంపు(కాకతీయ శైలి) సంప్ నిర్మాణం పనులను పరిశీలించారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ... అభివృద్ధి నిర్మాణ పనులను త్వరితగతిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అన్నారు. ములుగు ప్రాం తంలో అనేక పర్యటక ప్రాంతాలు ఉన్నాయని వాటి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. టూరిజం ఎక్కువగా అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక యువతకు కూడా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శభరిష్, స్మిత ఆర్కియాలజీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జి ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, మల్లేష్ కేంద్ర పర్యాట శాఖ కన్సల్టెంట్ అసిస్టెంట్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కళ్యాణం

పంభాపూర్‌లో శివరాత్రి వేడుకలు

నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని పంభాపూర్ గ్రామంలో శివరాత్రి సందర్భంగా శివాలయం ముస్తాబైంది. శుక్రవారం ు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంతో పాటు, మిగతా అక్కడ ఉన్న వివిధ ఆలయాలు కూడా అలంకరణతో కళకళలాడాయి. ఉదయం ఊరేగింపు కార్యక్రమంతోపాటు శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. గుడి నిర్వాహకురాలు ప్రధాన పూజారి నాలి పుల్లక్క, పంభాపూర్ శివ భక్తుల సంఘం అధ్యక్షులు నాలి రవి, శివ, మాజీ సర్పంచ్ లు ఎల్లబోయిన జానకిరాంబాబు, పోలేబోయిన కష్ణ, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ నాలి కన్నయ్య, జి సి సి డైరెక్టర్ పులుసం పురుషోత్తం, గ్రామ ప్రముఖుల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కాటాపూర్, పంబాపూర్, దామర్వాయి, నర్సాపూర్, గంగారం, బంజారా, అంకంపల్లి, కౌశెట్టివాయి, బీరెల్లి, రంగాపూర్, సరిహద్దు మండలమైన మంగపేట మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, సరిహద్దు జిల్లాలైన భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లాల నుంచి కూడా అధిక సంఖ్యలో



ప్రజలు పాల్గొని శివపార్వతుల కళ్యాణం వీక్షించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానిక సర్పంచ్, గ్రామస్తులు మౌలిక సదుపాయాలను కల్పించారు. పంబాపూర్ గ్రామ పంచాయతీ సిబ్బంది ముమ్మరంగా శానిటేషన్ పనులు నిర్వహించారు.



బహుమతులు ప్రదానం

మహాశివరాత్రి సందర్భంగా పంభాపూర్ గ్రామంలో యువకులకు విద్యార్థులకు వివిధ క్రీడలు మూడు రోజుల నుండి నిర్వహిస్తున్నారు. చివరి రోజు శుక్రవారం పంబాపురం లోని శివాలయం ఆవరణలో విజేతలకు రాష్ట్ర



పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క కుమారుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షుడు, మహబూబాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి ధనుసరి సూర్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు పులుసం రమేష్, యూత్ నాయకులు పోలేబోయిన కుమార్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సహాయం అందించాలి

ఆలయ నిర్వాహకురాలు నాలి పుల్లక్క

సుమారు పదేళ్లుగా మహా శివరాత్రి మహెూత్సవాలు ఘనంగా సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నామని ఆలయ నిర్వాహకులు ప్రధాన పూజారి నాలి పులక్క, నాలి రవి అన్నారు. ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. మహా శివరాత్రి కార్యక్రమాలు ఇంకా ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. అధికారులు స్పందించి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శనివారం | మార్చి 09, 2024 | www.navatelangana.com

వేయి స్తంభాల దేవాలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



శివరాత్రి పర్వదిన సందర్భంగా హనుమకొండలోని వేయి స్తంభాల గుడిలోని పునర్ నిర్మించిన కళ్యాణ మండపాన్ని శుక్రవారం ఉదయం కేంద్ర సాంస్కృతిక శాఖ, పర్యాటకశాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళ్యాణ మండపంలో జరిగిన శివపార్వతుల కళ్యాణంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకతీయులకాలం నాటి ఈ చారిత్రిక కట్టడాన్ని పునర్ నిర్మించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. చారిత్రక దేవాలయమైన రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల ఆలయాన్ని 1324వ సంవత్సరంలో నిర్మించారని పేర్కొన్నారు. ఇంతటి చారిత్రక ఆలయంలోని కళ్యాణమండపాన్ని మరలా ఈ సంవత్సరంలో పునర్నిర్మించటం జరిగిందని అన్నారు. దీనిని ఇంకా వెయ్యి సంవత్సరముల వరకు ఉండే విధంగా నిర్మించారని అన్నారు. పునర్నిర్మాణంలో పాలుపంచుకున్న ఆర్కియాలజికల్ సర్వేఆఫ్ఇండియా అధికారులు, స్థపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండప్రకాష్, ఎంపీ పసునూరి దయాకర్, స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అడిషనల్ డైరెక్టర్ రీజనల్ డైరెక్టర్, అధికారులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు













నవతెలంగాణ-శాయంపేట

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాలలో శివనామస్మరణతో మారు మ్రోగాయి. మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయాల్లో శ్రీ మత్స్యగిరిస్వామి దేవస్థానంలో, పెద్దకోడపాక రాజరాజేశ్వర ఆలయంలో, తహరాపూర్ లోని శ్రీరామ దేవస్థానంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 5గంటల నుండి రుద్రాభిషేకం, పంచామత అభిషేకాలు, అర్చనలు, అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మార్తరాజకుమార్, ఆరుట్ల కష్ణమాచార్యులు, తాటి పాముల అనుదీప్ శర్మ వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి 8 గంటలకు శివపార్వతుల కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్‌లు బాసాని సూర్యప్రకాష్, సామల బిక్షపతి, భక్తులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత : ఎస్ఐ

ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎస్సై దేవేందర్ అన్నారు. శాయంపేట గ్రామంలోని గాంధీచౌక్ లోని బొడ్రాయి వద్ద మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియా విశ్వవిద్యాలయం వారిచే ద్వాదశ జ్యోతిర్లింగ ప్రదర్శన కార్యక్రమం చేపట్టగా, ముఖ్యఅతిథిగా ఎస్సై దేవేందర్ పాల్గొని ప్రారంభించారు. ద్వాదశ జ్యోతిర్లింగ ప్రదర్శనను తిలకించారు. భక్తులందరూ తన్మయత్వంతో జ్యోతిర్లింగాలను దర్శించుకుని వాటి విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు స్నేహ, సాంబమూర్తి, రవీం దర్, గోపి, మల్లేష్, సుగుణ, వెంకటనారాయణ పాల్గొన్నారు.

శివనామస్మరణలో ప్రజానీకం

పరకాల : పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శ్రీ భవానికుంకుమేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దీప నైవేద్యాలతో కూడిన తీర్థప్రసాదాలను అందించి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురు జ యపాల్ రెడ్డి, కౌన్సిలర్లు మడికొండ సంపత్, దామెర మొగిలి, శనిగరపు రజిని-నవీన్, చందుపట్ల సుజాత -సాయి తిరు పతిరెడ్డి, నాయకులు మడికొండ శీను, రమణారెడ్డి, బట్టు రవి, బండి సారంగపాణి, పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాశివరాత్రి పర్వదినం

వేలేరు : మండలకేంద్రం వేలేరులోని శ్రీ రుద్రరామేశ్వరాలయం, కమ్మరిపేటలోని కోటిలింగాలగుడి, మల్లికుదుర్లలోని శ్రీగట్టుమల్లికార్జునస్వామి ఆలయాలతోపాటు వివిధ గ్రామాల్లోని ఆలయాలు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయంనుండి భక్తుల శివనామస్మరణతో మార్మోగాయి. మహాశివరాత్రి సందర్భంగా ప్రతిసంవత్సరంలాగే శ్రీ గట్టుమల్లికార్జునస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు జరుగుతుండటంతో సమీపగ్రామాల ప్రజలు ఆలయంలో పూజలు చేసారు. ప్రతిసంవత్సరంలాగే జరిగే శ్రీరుద్రరామేశ్వరాల యం, శ్రీగట్టుమల్లికార్జునస్వామి ఆలయాలలో రాత్రి శివపా ర్వతుల కళ్యాణ అనంతరం లింగోద్భవన సమయంలో స్వామి వారిని దర్శించుకొనుటకు జాగరణతో భక్తులు ఆలయానికి చేరుకుంటున్నారు. ఈ కార్యక్రమాల్లో అర్చకులు సత్యనారా యణశర్మ, వినయ్‌శర్మ, పరమేశ్వరశర్మ, మహేష్, ఒగ్గుపూజారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మార్మోగుతున్న శివాలయాలు

ఆత్మకూరు : మండల కేంద్రంతోపాటు కటాక్షపూర్, పెద్దపూర్, ఉన్న శివాలయాలు మహా శివరాత్రి సందర్భంగా భక్తులు శివనామస్మరణతో మార్మోగాయి. కటాక్షపూర్ కోట గుళ్లలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్థానిక ఎంపీపీ మార్క సుమలతరజనీకర్ దంపతులు పంచామతాలతో స్వామి వారికి అభిషేకించారు. పండితులు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందించారు. శివాలయంలో చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్దసంఖ్యలో ఆలయాల్లో తరలివచ్చి మహా దేవుని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా శివాలయాల్లో భక్తులతో సందడి నెలకొంది. భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి జాగరణచేశారు. ఆలయాల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. ఈ కార్యక్రమంలో కటాక్షాపూర్ మాజీ సర్పంచ్ మచ్చిక యాదగిరి, సతీష్, మరేపల్లి రాజు, నిమ్మల నాగరాజు తదితరులు ఉన్నారు.

కాకాజీ కాలనీ శ్రీ జలేశ్వర ఆలయంలో ....

హనుమకొండ చౌరస్తా : హనుమకొండ కాకాజీ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ జలేశ్వరస్వామి దేవాలయంలో బ్రాహ్మణుల వేదమంత్రోశ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో అర్చకులు ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మట్ట శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తవ్వకాల్లో జలంలో శివలింగం లభించడంతో కాలనీవాసులంతా కలసి శివుడికి జలేశ్వర స్వామిగా నామకరణం చేసి సుమారు రూ.1కోటి ఖర్చుతో దేవాలయ నిర్మాణ కార్యక్రమాలు చేపట్టామన్నారు. నూతన ఆలయంలో మొదటిసారి మహాశివరాత్రి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించామని తెలిపారు. శివరాత్రి పర్వదిదాన్ని పురస్కరించుకొని ఆలయంలో అనేక కార్యక్రమాలు నిర్వహించడంతో భక్తులు వేలసంఖ్యలో ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెండ్యాల సురేందర్‌రెడ్డి, మట్ట కార్తీక్‌రెడ్డి, ప్రధాన కార్య దర్శి రత్న తిరుపతిరెడ్డి, సంయుక్త కార్యదర్శి వెన్నపురెడ్డి నర సింహారెడ్డి, మోత్కూరి ఉదయ్ కిరణ్, కోశాధికారి యానాల వెంకట్ రెడ్డి, ప్రచార కార్యదర్శి చీకటి రాజు, భూక్య ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

మారు మ్రోగిన శివాలయాలు

దామెర : మండలంలోని ఊరుగొండ శివ నాగేంద్ర స్వామి, ఓగులాపూర్‌లోని శివాలయంలో పసురుగొండ, ల్యాదెళ్ల భోగేశ్వరాలయంలో వెంకటాపూర్, దామెర మొదలైన గ్రామాల్లో శివాలయాల వద్ద ఉదయం నుండి భక్తులు శివపార్వతులకు పూజలు నిర్వహించారు. అధికారులు శివాలయాల వద్ద కావలసిన వసతులను ఏర్పాటు చేశారు.

సాహిత్య మృతితో గట్లకానీపర్తిలో విషాదఛాయలు







నవతెలంగాణ-శాయంపేట

ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడంతో కళాశాల యాజమాన్యం సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న తల్లిదండ్రులు కూతురి మృతదేహాన్ని చూసి యజమాన్యమే హత్య చేసి చంపి ఉంటారని ఆరో పిస్తూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి కళాశాల ముందు ఆందోళన చేపట్టారు. పోలీసుల రంగ ప్రవేశం చేసి సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నారు. దీంతో శివాని కాలేజీ ముందు ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మండలంలోని గట్లకానీపర్తి గ్రామానికి వల్గుల ప్రభాకర్ కవిత దంపతులకు పెద్దకుమార్తె సాహిత్య (16) హన్మకొండలోని శివాని కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపిసి చదువుతుండగా, మిగిలిన ఇద్దరు కవల పిల్లలు సాత్విక, సాక్షిక నర్సంపేట ప్రాంతంలోని ఖానాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నారు. ప్రభాకర్ మెడికల్ షాప్ నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. సాహిత్య కళాశాల భవనంపై నుండి దూకి ఆత్మహత్య చేసుకుందని, ఆ మెను చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించడంతో ఎంజీఎం మార్చుకి సాహిత్య మృతదేహాన్ని తరలించామని కళాశాల యజమాన్యం శుక్రవారం ఉదయం 7.30 గంటలకు తల్లి దండ్రులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. తాము వెళ్లి సాహిత్య మృతదేహాన్ని చూడగా సాహిత్య ఎడమచేతి మణికట్టు వద్ద కోసుకున్నట్లు ఉండటం, చేతిపై రివర్స్‌లో సారీరాసి ఉండడంతో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు కళాశాల యజమాన్యమే తమ బిడ్డను హత్య చేసి చంపిఉంటారని భావిస్తూ కేయూ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసి శివాని కళాశాల ముందు ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి కళాశాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. సాహిత్య రాసిన సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నారు. ఒక దశలో శివాని కళాశాల ముందు ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. సాహిత్య ఆత్మహత్య చేసుకుందని తెలుసుకున్న గట్లకానీపర్తికి చెందిన మాజీ సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు గుర్రం అశోక్ తోపాటు గౌడ కులస్తులు, ప్రభాకర్ కుటుంబ సభ్యులు, బంధువులు, విద్యాసంఘాలు పెద్ద సంఖ్యలో కళాశాల వద్దకు చేరుకున్నారు. చివరికి పోలీసుల జోక్యంతో ఇరువర్గాలు రాజీ కుదుర్చుకోవడంతో గొడవ సద్దుమనిగింది. సాహిత్య మరణంతో గట్లకానీపర్తి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

మంత్రి సీతక్కకు ఉగాది శుభాకాంక్షలు



బీరెల్లి మాజీ సర్పంచ్, జిల్లా నాయకులు బెజ్జూరి శ్రీనివాస్

నవతెలంగాణ - తాడ్వాయి

మంత్రి సీతక్కకు బీరెల్లి గ్రామ ప్రజలు, ములుగు జిల్లా ప్రజల తరపున బీరెల్లి మాజీ సర్పంచ్, ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులు బెజ్జూరి శ్రీనివాస్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాల అణగారిన వర్గాల ప్రజలకు మంత్రి ధనసరి సీతక్క సేవలు అభినందనీయమని అన్నారు. అణగారిన ప్రజలు చైతన్యం కోసం రాజకీయాల్లో చేరడానికి ముందు 15 ఏళ్లుగా నక్సలైట్ గా అజ్ఞాతవాసం గడిపిన మాజీ నక్సలైట్ నాయకురాలు ధనసరి అనసూయ అలియాస్ సీతక్క అన్నారు. సుమారు 15 ఏళ్ల పాటు నక్సలైట్ ఉద్యమంలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేశారని, అనంతరం రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా మంత్రిగా అంచలంచలుగా ఎదిగారని కొనియాడారు. మంత్రి సీతక్క బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం సేవ చేయాలని రాష్ట్ర, దేశ స్థాయిలోనే ఆమె రాజకీయాల్లో అందిపుచ్చుకోవాలని కోరారు.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.